గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

Estd. 1930 102103 సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. H. 93

సంపుటి 9 సంచిక: 151 ** హైదరాబాదు మంగళవారం 21-6-1966 ** 4 పేజీలు 7 పైసలు

అధికార భాషా కమిషన్ పునర్నిర్మాణము

న్యూఢిల్లీ, జూన్ 21

ఆస్థాన మాజీ ప్రధాన న్యాయమూర్తి పి. వి. పిన్హా అధ్యక్షతన న్యాయవాది కేంద్ర అధికార భాషా కమిషన్ పునర్నిర్మాణ బిల్లు దీని కాల పరిమితి మరో రెండు సంవత్సరాలకు పొడగింపబడినది.

దీంలో పూర్తి సమయాన్ని ఇచ్చు సభ్యులు బి. జి. ముర్దేశ్వర్, బి. జి. రామచంద్రన్, గోపాల్ చంద్రనిన్హా, వై. ఎన్. భరద్వాజ్, బాలకృష్ణ, చైర్మన్ కాగా ఈ కమిషన్ లో ఎనమిది మంది ఫుల్ టైమ్ సభ్యులు 15 మంది పార్టు టైమ్ సభ్యులు వుంటారు.

బర్మా నుండి మరో 80 వేల టన్నుల బియ్యం సరఫరా

జనరల్ నీవిన్‌తో శ్రీ ఎల్. కె. ఝా సంప్రదింపుల ఫలితం

న్యూఢిల్లీ, జూన్ 20

గడచిన వారాంతములో ప్రధాని కార్యదర్శి ఎల్. కె. ఝా బర్మా అధ్యక్షులు జనరలు నీవిన్‌తో రంగూన్‌లో జరిగిన సంప్రదింపుల ఫలితముగా మన దేశానికి గల బియ్యము కొరతను పూరించడానికి బర్మా అంగీకరించింది. అదనముగా 80 వేల టన్నుల బియ్యాన్ని బర్మా మనకు సరఫరా చేయగలదు.

ఇప్పటివరకు పూర్తి చేసుకున్న ఒప్పందాలను అనుసరించి ఈ సంవత్సరము సెప్టెంబరు వరకు 5.69 లక్షల టన్నుల బియ్యము భారత దేశానికి విశాఖపట్నం చేరగలదు. 1966 సంవత్సరానికై మరో రెండు వందల వేల టన్నుల బియ్యము మనకు కావాలి. బర్మా ఇందులో 80 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయగలదు. బర్మా యీ బియ్యాన్ని కాక యీ సంవత్సరము దాదాపు 3 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయుటకు ఇప్పటికు పూర్తయి ఒడంబడికలు జరిగినవి. బర్మా పక్షుక్షా మరియు రంగూనులోని భారత దౌత్య కార్యాలయము ఈ బియ్యము సరఫరా వివరాలను చక్కబరచి ఒప్పందాన్ని పూర్తి చేయగలవు. ఝా జనరల్ నీవిన్‌తో జరిపిన సంప్రదింపులందు ఇండియా-బర్మా సంబంధాలు భారత దేశానికి గల బియ్యము కొరత చర్చకు వచ్చాయి. ఒక దేశంలోని కొండతెగలవారు మరో దేశములోకి చొచ్చుకొనిరాకుండా నిరోధించే విషయం గూర్చి ప్రస్తావనకువచ్చింది. బర్మా ప్రభుత్వం భారత ఈశాన్య సరిహద్దు ప్రాంతంనుండి కొండ తెగవారు తమ దేశంలో ప్రవేశించకుండా నిరోధిస్తూ ప్రవేశించిన వారిని పట్టి ఇవ్వడములో తోడ్పడుతూ చేస్తున్నదని బర్మా అధికారులతో ఝా జరిపిన సంప్రదింపులందు భారత రూపాయి విలువ తగ్గింపు కూడా చర్చకువచ్చింది. ఇట్టి పరిస్థితుల్లో రూపాయి విదేశీ మారకపు రేటు విలువ తగ్గించ వలసి వచ్చినదో వీరు వివరించారు. ఈ విలువ తగ్గింపు వల్ల ప్రపంచ మార్కెటులో భారత సరుకులు తక్కువ వెలకు లభించి బర్మా ఇతర దేశాలు ఇండియా నుండి ఎక్కువ దిగుమతుల చేసుకొనే అవకాశాలు పెరుగుతాయని బర్మా అధికారులు అన్నారు.

1965లో బర్మానుండి మనం 8 లక్షల 26 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేసుకున్నాం. అది 1964 కన్నా ఒక లక్ష పైచిలుకు వేల టన్నులకు తగ్గినది. 1965లో బర్మా మనకు రెండు లక్షల బాసుగు వేల టన్నుల బియ్యాన్ని సరఫరాచేసింది. వర్తమాన సంవత్సరంలో బర్మా మూడు లక్షల ఎనభై వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నది.

ప్రతి 111 నిముషాలకు ఒక పాఠశాల నిర్మాణం

న్యూయార్క్, జూన్ 20

(టాస్) కొత్త సంవత్సర ప్రణాళికాకాలంలో (1966-67) సోవియట్ దేశంలో 22,000 కు పైగా కొత్త పాఠశాలలు నిర్మింపబడుతాయి. అనగా యీ అదు సంవత్సరాల కాలంలో 111 నిముషాలకు ఒక పాఠశాల చొప్పున పాఠశాలలు నిర్మింపబడుతున్నాయన్నమాట.

ప్రతిష్టాత్మకమైన యీ నిర్మాణ కార్యక్రమం పూర్తి అయిన తరువాత 16-17 సంవత్సరాల బాలబాలురందరికీ పెనిపెడరీ విద్యను సంపూర్ణంగా కలుగజేయగలదని నిపుణులు.

ప్రస్తుతం సోవియట్ దేశంలోనున్న 214 (0) పాఠశాలల్లో మొత్తం పాఠ్యపుస్తకాల ఎనభై లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు.

సెప్టెంబర్ 1న పార్లమెంటు ముందు ప్రదర్శనలు

అంబాలా, జూన్ 21

ప్రభుత్వ విధానాలపట్ల ఆగ్రహాన్ని తెలుపటానికి భారతమిత్రపక్షాల సంయుక్త పార్టీ సెప్టెంబరు మొదటి తేదీన పార్లమెంటు భవనముందు ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించింది. పంజాబ్ మిత్రపక్ష సంయుక్త పార్టీ కార్యదర్శి అవతార్ సింగ్ ఈ సమాచారాన్ని పత్రికల వాకిట తెలుపుతూ శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వము రాజీనామా ఇవ్వాలని కామ్రేడ్ నినాదాన్ని మన్నారు. రూపాయి విలువ తగ్గింపు విదేశీ ఒత్తిడివల్ల జరిగినదని తీవ్రమైన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై భారం పెరుగుతుందన్నారు.

ఇంఫాల్‌లో వరదలు

పలు ప్రాంతాలు జలమయం

ఇంఫాల్, జూన్ 20

మన దేశములోని తూర్పు రాష్ట్రాలలో గడచిన రెండు రోజులనుండి మరిని వర్షాలు ఏర్పడిన వరదలవల్ల మణిపూర్ తూర్పు రేయి మార్గము పూర్తిగా మిగతా దేశముతో సంబంధాన్ని కోల్పోయింది.

ఈ వరదలవల్ల చాలా పంటలకు పైగా నాశనాలు లోనయినారు. ఇంఫాల్ నది వరద నీరు గట్లు తెంచుకొని ప్రవహించడమువల్ల ఇంఫాల్ లోని పరిసరాలలోని చాలా భాగం జలమయమైంది. వరద నీరు మణిపూరు మహారాజా భవన ప్రాకారాలకు గండిని ఏర్పరచింది. ఇంఫాల్‌లోని ప్రధాన వ్యాపార కేంద్రము ఖాదిరామ్‌బాన్ బజారులో మూడు అడుగుల లోతు వరద నీరు ఏర్పడింది. ఇండో-బర్మా రోడ్డు చెక్ రోడ్డు వరద నీటితో మునిగి ఉన్నది.

ఢిల్లీకి సంప్రదింపులకై నాగనాయకులకు ఆహ్వానం

కోహిమా, జూన్ 20

ఈనెల 27, 28 తేదీలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సంప్రదించుటకు నాగాలపిడిగా నాగ రహస్య ఉద్యమ నాయకులను భారత ప్రభుత్వం ఆహ్వానించింది

నాగ తిరుగుబాటు నాయకులు ఈ సంప్రదింపులు నాగాలాండ్‌లో జరుగవలసి వస్తే పరిస్థితి క్షీణించగలదని తెలుపుతూ ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదనను అంగీకరించలేదు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈనెల 18వ ఉస్మానియా విశ్వవిద్యాలయములో ప్రముఖ, రంగ పరిశ్రమలపై గోష్ఠికి ప్రారంభోత్సవము చేశారు. దీనికి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

4 రాష్ట్రాలలో అనావృష్టి

సహాయానికై కేంద్రం స్కీము రూపొందించాలి

తిరుపతి, జూన్ 20

తమ రాష్ట్రాలలో అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాలకు తోడ్పడటానికయి నాల్గవ ప్రణాళికలో కేంద్ర విభాగమందు ఒక స్కీమును చేర్చుమని కోరుటకు ప్లానింగ్ కమిషనును త్వరలో కలువడానికి ఆంధ్ర, మైసూర్, మహారాష్ట్ర, మద్రాస్ ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

ఈ ప్రాంతంలో నిరంతరము అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతాలను కాపాడటానికు సమగ్రమైన జాతీయ పథకాన్ని రూపొందించవలసి ఉన్నదని ఈ నల్గురు ముఖ్యమంత్రుల సమావేశం తీర్మానించింది. ఈ నల్గురు ముఖ్యమంత్రుల అభిప్రాయముతో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి గూడా ఏకీభవించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని ఇందిరాగాంధి 3 రోజుల పర్యటన

హైదరాబాద్, జూన్ 21

భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి జూన్ 28 వ తేదీన ఉదయం 10.45 గంటలకు హైదరాబాదు నగరానికి వస్తున్నారు. నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం 24 వ తేదీన వరంగల్ వెళ్లుతారు. అక్కడి నుండి అదే రోజు కడప వెళ్ళి 25 వ తేదీ ఉదయం విజయవాడకు అదేరోజు సాయంత్రం విశాఖపట్టణానికి వెళ్ళుతారు. 26 వ తేదీన విశాఖపట్టణం నుండి బయలుదేరి వెళ్లుతారు.

28వ తేదీన ఉదయం 11.30 గంటలకు శంకుస్థాపన నెహ్రూ బాలికల పాలిటెక్నిక్ భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఆ తర్వాత శ్రీ ఎన్. ఎస్. ఉపాధ్యాయ రచించిన "భారత దేశంలో చేతివృత్తులు" ప్రత్యేకముగా ఆంధ్ర దేశ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12.15 గంటలకు ఇందిరా పార్కు వద్ద సందర్శిస్తారు. మధ్యాహ్నం 12-45 గంటలకు కళీస్ సుల్తాన్ టూరిస్ట్ బంగళాలో విశ్రాంతి. అక్కడ పాత్రికేయ పాత్రికాలకు, పాత్రికేయులకు దర్శనం ఇస్తారు. అక్కడ ఆహార్ లాల్ నెహ్రూ స్మారకవిధి, జాతీయ రక్షణ నిధులకు విరాళాలు స్వీకరిస్తారు. పరిషత్తుల చిన్న మొత్తాలు పాడుపు వస్త్రాలకి ప్రారంభోత్సవము చేస్తారు.

సాయంత్రం 4 గంటలకు శ్రీమతి ఇందిరాగాంధి పబ్లిక్ గార్డెన్స్‌లోని నెహ్రూ బాల భవనానికి వెళుతారు. అక్కడ నెహ్రూ బాలభవనానికి, సాలార్ ఆఫ్ ఫోటోగ్రఫికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తర్వాత సాయంకాలం 5.10 గంటలకు నెహ్రూ బాలికల్ పాఠశాలను సందర్శించి మొక్కను నాటుతారు. సాయంత్రం 5 40 గంటలకు రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయము (భవనాల ప్రారంభోత్సవం) ఉత్సవములో పాల్గొంటారు. రాత్రి 7.05 గంటలకు లాల్ బహదూర్ స్టేడియములో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రాత్రి 9.00 గంటలకు పబ్లిక్ గార్డెన్స్‌లో జాబ్లీహాల్‌లో రాజభవన వస్తువులు ఎం. ఎల్ నుద్దేశించి ప్రసంగిస్తారు.

జూన్ 24వ భారత ఎడ్మిరల్ స్టేటిపు స్టాఫ్ కాలేజీని సందర్శించి ఉదయం 8.15 గంటలకు వేగంగేట నిలయం నుండి బయలుదేరి వరంగల్ వెళ్లుతారు. ఉదయం 9.05 గంటలకు వరంగల్ విమానాశ్రయము చేరుతారు. ఉదయం 9.55 గంటలకు ఆజంజాహి మిల్స్ అతిథిగృహానికి వెళ్లుతారు. ఉదయం 11.30 గంటలకు ఆజంజాహి మిల్స్ మైదానంలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఉదయము 11 45 గం. ఆటోనగర్‌కు వెళ్లుతారు. సాయంత్రము 3.30 గంటలకు బయలుదేరి విశాఖపట్టణం వెళ్లుతారు సాయంత్రం 4 50 గంటలకు విశాఖపట్టణం చేరుతారు సాయంత్రం 5.45 గంటలకు రాష్ట్ర శాసన సభ్యులు, ఎం. పి. లు ప్రధాన మంత్రి సర్క్యూట్ హౌస్‌లో విందు సత్కారం స్వీకరిస్తారు. సాయంత్రం 6 20 గంటలకు అక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రాత్రి 7 45 గంటలకు పార్లమెంటు సభ్యుల సభ్యులు ప్రధాన మంత్రి జూన్ 26వ ఉదయము 7.00 గంటలకు విశాఖపట్టణ నుండి బయలు దేరి వెళ్లుతారు.

విద్యా ప్రమాణాలను అభివృద్ధి పరచేబాధ్యత

ప్రతి విద్యాశాఖ అధికారిపై ఉన్నదని

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ రాజగోపాల్ ఉద్ఘాటన

ఖమ్మం, జూన్ 21

విద్యారంగంలో పాలనా సౌలభ్యాన్ని ఉన్నత ప్రమాణాలగల నిత్యము విద్యా విధానాన్ని వృద్ధి చేయవలసి విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యమ్. వి. రాజగోపాల్ జూన్ 18వ ఇక్కడ ప్రముఖ అధ్యాపకుల పాఠశాలలో జరిగిన సమావేశంలో చెప్పారు. ప్రతి పాఠశాల ఒక ప్రత్యేక విధానంతో ప్రత్యేక దృక్పథంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తమ పరిధిలో, పర్యవసానాలు అయ్యే ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేటి విద్యావిధానాన్ని పునర్నిర్మించవలసిన ప్రధాన సభికాధికారులు కూడా శ్రీ రాజగోపాల్ తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

ఈ సమావేశానికి జిల్లా ఇన్స్పెక్టర్లు డెప్యూటీ ఇన్స్పెక్టర్లు, విద్యా విస్తరణాధికారులు, సోషల్ ఎజ్యుకేషన్ అధికారులు, ఉన్నతమైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. జిల్లా విద్యా శాఖాధికారి టి. టి. ఆర్. సమావేశమునకు అధ్యక్షత వహించి, డైరెక్టరును పరిచయం చేశారు.

విద్యారంగంలో మూడవ చైతన్యం రావాలంటే ప్రతి పాఠశాల సమగ్రమైన పథకం ఏర్పరచుకొని మూడవ పాఠశాలగ రూపొందాలనియు, ఉపాధ్యాయ సమావేశములు మామూలుగా కాక విద్యా సమస్యల చర్చకు ప్రదర్శన పాఠములకు వేదికలవాలని శ్రీ రాజగోపాల్ పేర్కొనుచున్నారు. విద్యార్థులు తద్వారా సమీప మధ్య సత్సంబంధాలు పెంపొందుతాయని సమాజాభివృద్ధి కలాపాలు నిర్వహించాలని సూచించారు. పాఠ ప్రణాళికలు నిర్ణయము ఉపాధ్యాయులు చేస్తేనే సమర్థవంతమగు విద్యార్థులలో పరిపక్వత తీసుకువచ్చుటలో కృషి చేయగలరని ఆయన పేర్కొన్నారు. విద్యా శాఖలో పునర్వ్యవస్థీకరణ ప్రధాన లక్ష్యం "ఇన్‌స్పెక్షన్ రేట్" పాఠశాలల అభివృద్ధికి తోడ్పడే వృత్తిపరమైన సహకారముగా పనిచేయుటయే అని డైరెక్టర్ పేర్కొన్నారు. విద్యాశాఖలో పాలనా భాగము కన్న బోధనా భాగమే అత్యంత ప్రాముఖ్యమైనదనియు రాష్ట్రంలో ఉపాధ్యాయులు నిర్దిష్ట పథకాలు, పనికి విద్యా సంబంధమైన సూచనలు మరియు తీర్పు వస్తువులతో చేపట్టితే దేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రథమస్థానం అలంకరించగలదని విద్యా శాఖ డైరెక్టర్

(చివరి పేజీ చూడుము)

విద్యుత్ బిల్లులలో లారీ వర్కర్లు, యాజమాన్యం ఘర్షణ

హైదరాబాదు, జూన్ 20

ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాలలో లారీ వర్కర్ల యూనియన్‌కు చెందిన బాడావు రెండు వందల మంది లారీల యజమానులు వారి సపోర్టర్లతో ఈనెల 18వ తేదీన ఘర్షణ పడినారని తెలుస్తున్నది. ఈ ఘర్షణలో కొన్ని దుకాణాలకు నష్టం కల్గింది. ఈ పరిణామాలు పేపర్లలో 25 శాతం హెచ్చింపు వేతనాల కొరకు పెరుగుతున్నాయని తెలుపుతున్నాయి.

భారత ఆర్థికమంత్రి పశ్చిమ ఐరోపా దేశాల పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 20

శ్రీ సచిన్ చౌధురి పశ్చిమ ఐరోపా దేశాల 17 రోజులపాటు పర్యటించనున్నారు. భారత ఆర్థిక మంత్రి శచీంద్ర చౌధురి రేపు బయలుదేరుతున్నారు. వారు మరియు జర్మనీ, గ్రేట్ బ్రిటన్, హాలెండ్, ఫ్రాన్సు ఇటలీలను సందర్శిస్తారు.

శ్రీ చౌధురి ఈ దేశాల ప్రభుత్వాల ఆర్థిక సహకారాన్ని కోరి, భారత ఆర్థిక అవసరాలను వివరిస్తారు. వీరు భారత ఆర్థికాభివృద్ధికి సంబంధించి ఆయా దేశాల ప్రతినిధులతో చర్చిస్తారు.

1966-67లో భారత ప్రభుత్వము 60 లక్షల స్క్రీనుకు లూప్ సౌకర్యాలు కలిగించ నిర్ణయించినది. కాన్పూర్‌లో ప్రభుత్వ ఫ్యాక్టరీలో రోజుకు 60 వేల లూప్‌లను ఉత్పత్తి చేస్తున్నారు. ఇదుగాక ఇంకా ఒక పోత యంత్రము మాంచెస్టర్ నుండి రావాలి.

పాపలు పుట్టకుండా లూప్‌లు

ఈఏడు 60 లక్షల స్త్రీలకు ప్రభుత్వము కల్పించే సౌకర్యం

న్యూఢిల్లీ, జూన్ 20

పుట్టుక నియంత్రణకు ప్రోత్సహించడానికి లూప్‌లు, ఇతర గర్భ నిరోధక మందులు పరికరాలు స్వదేశములో ఉత్పత్తి కావడాన్ని ఇతర దేశాలనుండి దిగుమతి చేయడము జరుగుతున్నవి. ప్రజలకు నిరిచిగా ఇవ్వబడుతవి.

1966-67లో భారత ప్రభుత్వము 60 లక్షల స్త్రీలకు లూప్ సౌకర్యాలు కలిగించ నిర్ణయించినది. కాన్పూర్‌లో ప్రభుత్వ ఫ్యాక్టరీలో రోజుకు 60 వేల లూప్‌లను ఉత్పత్తి చేస్తున్నారు. ఇదుగాక ఇంకా ఒక పోత యంత్రము మాంచెస్టర్ నుండి రావాలి.

కయి కేరళలోని లక్షా ముప్పదివేల ఉపాధ్యాయులు ఈనెల 23 మంగళవారం సెలవు తీసుకుంటారు. సమ్మె జరగకుండా నిర్ణయించినదున ఈ తేదీ నుండి రాష్ట్రంలో అన్ని విద్యా సంస్థలు మూసి ఉంచుటకు కేరళ ప్రభుత్వము ఉత్తర్వు చేసింది.

ఆహార ధాన్యాల విధాన విచారణ సంఘం

ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో సమావేశం

హైదరాబాద్, జూన్ 21

కేంద్ర ప్రభుత్వం శ్రీ వి. కొరట్ల అధ్యక్షత క్రింద నియమించిన ఆహార ధాన్యాల విధాన విచారణ సంఘము రాష్ట్రాల ముఖ్యమంత్రి శ్రీ రామ బ్రహ్మానందరెడ్డిని, ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. పి. జమ్మారెడ్డిని ఈనెల 18వ తేదీన కలుసుకుని ఆహార ధాన్యాల కొనుగోలు, రవాణా, పంపిణీ విధానాలకు సంబంధించిన వివిధాంశాలను గురించి చర్చించారు ఈ సంఘం ప్రభుత్వాలు ఈనెల 18నుంచి 20వరకూ ఇక్కడ ఉన్నారు. ఆంధ్ర మార్కెటింగ్ సహకార సంఘం ప్రతినిధులతోనూ, కృష్ణా గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల బియ్యం మిల్లుల సంఘాల ప్రతినిధులతోనూ చర్చలు జరిపారు.

ఈ సంఘ సభ్యులు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్. అనంతరామన్‌తో సహా ఆహార, పౌర సరఫరాశాఖల ఉన్నతాధికారులతోకూడా చర్చలు జరిపారు.

ఈనెల 20న ఈ సంఘం హైదరాబాద్ నగరంలోని వ్యవసాయ పరిశోధనా సంస్థను సందర్శించి మేలిరకం విత్తనాలను రూపొందించేందుకు జరుగుతున్న శాస్త్ర పరిశోధన కృషిని పరిశీలించింది.

అనంతరము ఈనెల 15వ ఈ సంఘము సభ్యులు బొంబాయిలో ఆహార ధాన్యాల, మరియు గింజల వ్యాపారుల సంఘాల ప్రతినిధులతోనూ, మహారాష్ట్ర సహకార మార్కెటింగ్ సంఘ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది.

ప్రధాని ఇందిర, చౌ ఎన్‌లై సమావేశాల ప్రతిపాదన

కైరో, జూన్ 20

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో వెళ్ళుటకు ముందే జులై మూడవ వారములో కైరోకు వెళ్ళ మన్నారని తెలుస్తున్నది.

అక్కడ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు జామల్ ప్రధాని శ్రీమతి గాంధి చైనా ప్రధాని చౌ ఎన్ లై మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించ వచ్చని ఇచ్చట దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. చౌ ఎన్ లై గూడా ఇందిరాగాంధి కైరోకు వచ్చే సమయములోనే రానున్నారని తెలుస్తున్నది.

విదేశ మారక ద్రవ్య నిబంధనల ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, జూన్ 20

విదేశ మారక ద్రవ్య నిబంధనల చట్టము క్రింద 64 కేసులలో ఆర్థిక మంత్రిత్వశాఖ జాబితాకు అనుబంధ విభాగము డైరెక్టరు తీసు ఇచ్చారు. మొత్తము 2లక్ష 58 వేల 850 రూపాయలు జరిమానా విధించబడింది

మరొక 60 వేల 786 రూపాయలకు సరిసమానమైన విదేశ మారక ద్రవ్యము, 47 వేల 960 రూపాయల భారత ద్రవ్యము, స్వాధీన పరచుకొని కేంద్ర ప్రభుత్వ ఖాతాకు జమకట్టబడింది.

నగరంలో నేడు

పంచాయతీ రాజ్ రాజకీయ పరిపాలనవ్యవస్థకు సంబంధించిన అంశాలపై ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖవారు వేసవి పాఠశాలను నేటినుండి ప్రారంభిస్తున్నారు.

నేటి సాయంత్రం 5 గంటలకు అర్ట్సు కాలేజీలో ఈ వేసవి పాఠశాల ప్రారంభోత్సవానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ జి. పుల్లారెడ్డి అధ్యక్షత వహిస్తున్నారు.

రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి డా॥ యస్. యస్. లక్ష్మీనరసయ్య ఉపన్యసిస్తారు.

బియాస్ ఆనకట్ట నిర్మాణానికి 330 లక్షల డాలర్ల అమెరికా సాయం

న్యూఢిల్లీ, జూన్ 20

బియాస్ ఆనకట్ట నిర్మాణ పథకానికి 330 లక్షల డాలర్లు (24 కోట్ల 75 లక్షల రూపాయలు) అప్పు ఇవ్వటానికి భారత-అమెరికన్ ప్రభుత్వాల మధ్య వేదాన్త ఒప్పందం కుదిరింది. పంజాబ్‌లో పాంగ్ దగ్గర ప్రస్తుతం నిర్మాణమవుతున్న ఈ ఆనకట్ట ఇండియాలో కెల్లా పెద్దదైనట్టి, రాతి కట్టడం.

భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ సి ఎస్. మూర్తి అమెరికా రాయబారి కెన్నెత్ లోలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

సాధారణ ట్రాక్టర్లు, డంపులు, లారీలు కాన్వాయ్‌లు వంటి సామగ్రి, నిర్మాణయంత్రాలను అమెరికా నుంచి తెప్పించుకోటానికి ఈ అప్పు ఉపయోగపడుతుంది.

బియాస్ నీ ఘటనపది ఇండియా-పాకిస్తాన్ లమధ్య ఆరేళ్ల సంప్రదింపుల పర్యవసానంగా ఇండస్ నదీ జలాల పంపిణీ పర్యవసానంగా బియాస్, సట్లెజ్, రావి నదుల జలాలు ఇండియాకు లభించినవి. ఈ నదీ జలాలను పూర్తిగా సద్వినియోగము చేసుకోటానికి ఈ అప్పు ఇండియాకు తోడ్పడుతుంది.

పాంగ్ దగ్గర నిర్మిస్తున్న ఆనకట్ట ఫలితంగా 670 చదరపు కిలోమీటర్ల అడుగుల నీరు నిలిచే పెద్దజలాశయం ఏర్పడుతుంది. 114 మీటర్ల ఎత్తు, 1550 మీటర్ల పొడవు గల ఈ ఆనకట్ట నిర్మాణానికి 820 లక్షల ఘనపుటడుగుల కంక్రీట్ అవసరమౌతుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం 2 40,000 కిలోవాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి యంత్రాలను నెలకొల్పుతారు. తరువాత అదనముగా 1,2 000 కిలోవాట్ల విద్యుదుత్పాదనకు ఈ యంత్రాలను విస్తరించవచ్చు.

ఈ జలాశయంలో నీటి నిల్వ, వంజలులోని తూర్పు కాలువ ప్రాంతాలకి, పేదరికం అధికంగా ఉన్న రాజస్థాన్ కు నీటి సరఫరా చేయడానికి ఎక్కువగా వినియోగించినప్పటికీ, ఇందులో నీ అధికభాగాన్ని 680 కైలోమీటర్ల రాజస్థాన్ కాలువకు వదలుతారు. రాజస్థాన్ కాలువ ప్రదేశంలో కెల్లా పొడవైనది.

ఈ కాలువద్వారా రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో సుమారు 80 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయినప్పుడు ఈ ప్రాంతములోధుమ, చెరకు, పత్తి, తదితర పంటలతో సస్యశ్యామలం కాగలదు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో జనసమర్థము చాలా స్వల్పం. రాజస్థాన్ కాలువ పూర్తయ్యేటప్పటికి 20 లక్షల మంది కాలనీదారులు ఈ ప్రాంతంలో నివసించగలరని అంచనా కొట్టబడ్డారు.

అలహాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై విచారణ

అజ్మీర్, జూన్ 20

అలహాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో మరణించినవారి సంఖ్య పదిహేనుకు పెరిగింది. వీరిలో పదకొండుగురు ప్రమాదం జరిగిన స్థలంలో మరణించారు. ముగ్గురు వైద్యశాలకు తీసికెళుతూవుండగా మరణించారు. ఒకరు వైద్యశాలలో మరణించారు.

పశ్చిమ రైల్వేలకు చెందిన ప్రమాద నివారణశాఖ కమిషనర్ మిషనర్ జూన్ 22వ తేదీన ప్రమాదంపై దర్యాప్తు చేస్తారు.

తమస్య జరిగిన ప్రమాదాల విషయం చర్చించటానికి ఎనిమిది రైల్వే లోనులకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ మేనేజరు, చీఫ్ మెకానికల్ ఇంజనీర్లూ, చీఫ్ సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్లూ, జూన్ 21వ తేదీ రైల్వేమంత్రి శ్రీ పటేల్ సమావేశపరచుతున్నారు

అలహాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం తమకాలాలు పరిశీలించిన తర్వాత రైల్వేమంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

భుట్టో నిష్క్రమణపై పాకిస్తాన్ పత్రికల వ్యాఖ్యానాలు

మోరపు

జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ వివరణ

కొత్తఢిల్లీ, జూన్ 20

భుట్టో పాకిస్తాన్ మంత్రివర్గము నుండి నిష్క్రమించారని వార్తలు వెలువడినవి. అవి అవసరము లేదని జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ తన పూర్వపు విధానాలనే అనుసరిస్తుందని. ఇంకా అదనపు సౌకర్యాలిస్తుందని భారతదేశం మీద కత్తి తిప్పుతూనే ఉంటుందని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

భుట్టో లేదా పోనటము చేత, పాకిస్తాన్ ప్రభుత్వం మూస్థితిలోనే వాటు దూరముగానవచ్చని అన్నారు.

రూపాయి మారకం విలువ తగ్గింపు వెనక దమిఉన్నది ప్రజలు తెలిసికొనుటకు వీలుగా, ప్రపంచ బ్యాంకు రిపోర్టును ప్రచురించాలన్నారు.

ఆంధ్ర మాస పంచాంగము

శ్రీ ఆషాఢ శుద్ధ తదియ

సా 6-25 పుష్యమి రా 1.38 ఉప 10.54 మొ: 12-18 వరకు అర్ధరాత్రి కటకాయన రవి దక్షిణాయనే

(శ్రీ విశ్వావసువత్సరము, 3-8-1882 శక) 21-6-1960 మంగళవారము

గోలకొండ పత్రిక

హైదరాబాద్ జూన్ 21 మంగళవారం

భుట్టో నిష్క్రమణం

ఆరోగ్య కారణాలవల్ల పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టోగారు రాజీనామా చేసి, ఆ శాఖను తానే స్వీకరించారు ఈ వార్త అధికారిక్యాధ్యక్షుపడింది.

భుట్టో పెట్టినది సెలవే అయినా ఇది శాశ్వత విడిపోవటానికి పరోక్ష సూచనగా అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. అమెరికా రాష్ట్రపతి ఇక భుట్టో తిరిగి పాకిస్తాన్ రారని జనుటున్నాయి.

పాకిస్తాన్ నాయకులలో భారత వ్యతిరేక ప్రచారం చేయటంలో వీరే అగ్రగణ్యులు. ఈ ప్రధ్యకూడా భారత-పాకిస్తాన్ వివాదం యుద్ధం వల్ల పరిష్కారం కావలసిందేనని వీరన్నారు. వీరి ప్రచారం, నిరాధారమైనదే, సహజంగానే భారత ప్రజల తీవ్ర ద్వేషాన్ని ఆర్జించింది.

భుట్టోను భారత ప్రజలు ద్వేషిస్తారు కనుక, భుట్టో నిష్క్రమణతో భారత-పాకిస్తాన్ వివాదం సులభంగా పరిష్కారం కావచ్చునన్న వారిలో కలిగినవారు లేకపోలేదు. ఈవిధంగా అనుకుంటమాత్రం తొందరపడుతుంది.

భారత-పాకిస్తాన్ వివాదం భుట్టో సృష్టి కాదు. భారత-పాకిస్తాన్‌ల అవతరణతోపాటే అది అవతరించింది. అప్పటి నుండే పాకిస్తాన్ నాయకులు ఆ వివాదాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

పాకిస్తాన్‌లో అధ్యక్షులు, ప్రధాన మంత్రులూ, విదేశాంగ మంత్రులు పదవులు మారారు; కాని వివాదం మాత్రం కొనసాగుతూనే ఉన్నది.

భారత - పాకిస్తాన్ వివాదానికి మూలం కాశ్మీర్ సమస్య. కాశ్మీర్ భారతదేశం క్షేత్రభాగం అన్నది మన వాదం; పాకిస్తాన్ కూడా కాశ్మీర్ తమకే చెందాలంటున్నది.

దురదృష్టవశాత్తూ రెండు దేశాలమధ్య ఉత్పన్నమైన ఈ వివాదం అగ్రరాజ్యాల వ్యూహ నిర్ణయసమస్యగా తయారైంది తెలిసో, తెలియకనో సమస్యను భద్రతా సమితికి నివేదించి భారత ప్రభుత్వం, పరిస్థితుల ఒత్తిడివల్ల ఈ సమస్యా పరిష్కారం అగ్రరాజ్యాల వారికి బాధ్యులుగని విధంగా పరిష్కరించుకొనవలసిన స్థితికివచ్చింది; విజ్ఞాన పరిష్కారానికి చొరవ చూపించగల అవకాశాన్ని కోల్పోయింది. తరుదు దేశ మూడవ పక్షంవారు పరిష్కార మార్గాన్ని చూపించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ స్థితి భద్రతా సమితి సెప్టెంబరు 30వ తేదీ తీర్మానం: కాశ్మీర్ ఒప్పందం చర్చలు.

ఈ రెండూ వివాద పరిష్కారానికి కాక, యుద్ధవిరమణకే సూచించబడ్డాయి. కాశ్మీరు వివాదం పరిష్కారం అయితేనే, భారత - పాకిస్తాన్ వివాదం అంతమవుతుందని నేటికీ పాకిస్తాన్ నాయకులు ప్రకటిస్తున్నారు.

పరదృష్టవశాత్తూ భారత-పాకిస్తాన్ వివాదం పరిష్కారం చేయగలశక్తి అమెరికాకు లేనే కలిగింది. భారతదేశం మరి తీవ్ర హీనపడి, నిస్సహాయ స్థితి దిగజారేదాకూ అమెరికా తన సూచనను ప్రతిపాదించకపోవచ్చు. అంగీకరించటం భారతదేశానికి ఇష్టం లేకపోయినా, అంగీకరించక తప్పని స్థితి ఏర్పడేదాకూ అమెరికా వివాద పరిష్కారాన్ని వాయిదా వేయవచ్చు. అంతవరకూ వివాదం పరిష్కారం కాదు; ఈ కాలవ్యవధిలో ఎంతమంది భుట్టోలు రావచ్చు; పోవచ్చు; కాని భారత - పాకిస్తాన్ వివాదం మాత్రం అలాగే కొనసాగుతూ వుంటుంది.

పాకిస్తాన్ చైనాతో "చెలిమి" చేయటం పాకిస్తాన్ తర్వాత అమెరికాకు లేని చెడ్డ పేరు తెస్తుంది. ఎలాగైనా కానీ పాకిస్తాన్‌తో చెలిమిచేసి, పాకిస్తాన్-చైనాల చెలిమి భగ్నంచేయాలన్న ప్రయత్నాలు పారంభించింది. భారతదేశ ముఖ్యంగా మెలగుతూ, పాకిస్తాను దురాక్రమణను తప్పనిఖండించలేకపోయింది; భారతదేశానికి ఏ షరతులపై సైనిక సహాయం చేస్తున్నదో, ఆ షరతులపై పాకిస్తాను కూడా సైనిక సహాయం చేయుటకు సమ్మతించినట్లు కనిపిస్తున్నా వాస్తవానికి అట్లా జరగలేదు. కనుక రష్యా - భారత-పాకిస్తాన్‌ల యుద్ధవిరమణకే సూచనలు చేయగలిగింది. కాశ్మీరు భారతదేశాంతర్భాగమని ప్రకటించి కూడా, ఆక్రమిత కాశ్మీరును ఖాళీ చేసి పొమ్మని రష్యా పాకిస్తానుకు సూచించ సాహసించలేదు.

ఈ విధంగా భారత-పాకిస్తాను వివాదాన్ని రష్యా చైనాకు వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నది. కనుక భారత కిస్తాన్ వివాదాన్ని పరిష్కరించుట కు రష్యా సహాయపడే అవకాశాలు మాత్రం శూన్యం.

కనుక అమెరికా కదలి పరిష్కరించుటకు పూనుకొన్నప్పుడే అది పరిష్కారమవుతుంది. అమెరికా సూచించే పరిష్కారం మన కనుకూలంగా ఉంటుందో, ఉండదో ఇప్పుడే చెప్పలేం. కాలమే దానిని నిర్ణయించవలసి ఉన్నది

బౌద్ధ నాయకుల త్రాడ్వాగ హౌస్ అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 20

గత పన్నెండు రోజులుగా నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తూ, ప్రస్తుతం వైద్యశాలలో ఉన్న బౌద్ధ నాయకులు త్రాడ్వాంగును పోలీసు అరెస్టు చేసారు.

వీరిని వైద్యశాల చుట్టూ పహరా దుస్తులలో ఉన్న సైనిక పోలీసులు కాపలా కాస్తున్నారు.

దక్షిణ ఇలాంలో బస్సు ప్రమాదం 6 గురి మరణం

కొలంబో, జూన్ 20

దక్షిణ ఇలాన్‌లోని మిరిజ్జా రోడ్డు పై ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలోకి జారి పడినందున 30 మంది మరణించారని, మరో ఇరవై మంది గాయపడినారని యిక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి గాయపడినవారిలో అరుగురి పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఒక సమీక్ష

భారతదేశంలోనూ, విదేశాలలోనూ కరెన్సీ మారకం విలువ తగ్గింపు

ఒక దేశము తన కరెన్సీ విలువను తగ్గిస్తే ఆర్థిక పురోభివృద్ధికి స్వయం పోషకత్వసాధనకు అదేశం చేస్తున్న కృషికి అంతరాయం కలుగుతుందాని ఇటీవలి కాలంలో ఆర్థికశాస్త్రజ్ఞులు విశేషంగా పాధించిన కొన్ని దేశాలలోని పరిణామాలను పరిశీలిస్తే అంతరాయం కలుగుతుందన్న సమాధానమే వస్తుంది.

యుద్ధానంతరం ప్రపంచ మిగతా అన్నిదేశాల కరెన్సీల కంటే బాగా నిలదొక్కుకున్నది. ఆపాను వారెమైన ఎస్ యొక్క విదేశీమారకపు విలువ పదమూడేళ్ళుగా ఎట్టి మార్పు లేకుండా నిలబడివుంది. 1961 లో జర్మన్ వారెమైన మార్కుయొక్క విలువను పెంచారుగాని తగ్గించలేదు ఉజాహరణలన్నిటినీ బట్టి కరెన్సీ మారకపు విలువ స్థిరకరణ వుంటేనే ఆర్థిక పురోభివృద్ధిసాధ్యమనీ అరెడిటికీ సంబంధమున్నదనీ సూచిస్తున్నాయి. నిజానికి అట్టి సంబంధము ఏమీలేదు.

ఒకదేశం తన కరెన్సీవిదేశమారకం విలువను తగ్గించినా ఆర్థికంగా ఇతర దేశాలకంటే బాగా అభివృద్ధి చెందడానికి అవకాశ వున్నది. ఉదాహరణకు భారత పాకిస్తాన్ దేశాల సంగతి తీసుకొందాం. భారతదేశం స్వాతంత్ర్యం పచ్చిన తర్వాత 1949 సెప్టెంబరులో భారతదేశం తన రూపాయి విలువను తగ్గించింది. పాకిస్తాన్ అప్పుడు తన రూపాయి విలువను తగ్గించడానికి అంగీకరించలేదు. 1955 జూలైలో పాకిస్తాన్ తన రూపాయి విలువను తగ్గించింది. పాకిస్తాన్ రూపాయికి 21 అమెరికన్ సెంట్లకు సమానం చేయడము జరిగింది. భారతదేశం 1949 లో రూపాయి విలువను 21 అమెరికన్ సెంట్లకు సమానముగా తగ్గించింది.

ఈ రెండేళ్ళలోనూ భారత పాకిస్తాన్‌ల పరిస్థితులు ఏ విధముగా వున్నదీ పరిశీలిద్దాం.

యునైటెడు స్టేట్సు డాలరు మిగతా అన్నిదేశాల కరెన్సీల కంటే బాగా నిలదొక్కుకున్నది. ఆపాను వారెమైన ఎస్ యొక్క విదేశమారకపు విలువ పదమూడేళ్ళుగా ఎట్టి మార్పు లేకుండా నిలబడివుంది. 1961 లో జర్మన్ వారెమైన మార్కుయొక్క విలువను పెంచారుగాని తగ్గించలేదు ఉజాహరణలన్నిటినీ బట్టి కరెన్సీ మారకపువిలువ స్థిరకరణ వుంటేనే ఆర్థిక పురోభివృద్ధిసాధ్యమనీ అరెడిటికీ సంబంధమున్నదనీ సూచిస్తున్నాయి. నిజానికి అట్టి సంబంధము ఏమీలేదు.

ఒకదేశం తన కరెన్సీవిదేశమారకం విలువను తగ్గించినా ఆర్థికంగా ఇతర దేశాలకంటే బాగా అభివృద్ధి చెందడానికి అవకాశ వున్నది. ఉదాహరణకు భారత పాకిస్తాన్ దేశాల సంగతి తీసుకొందాం. భారతదేశం స్వాతంత్ర్యం పచ్చిన తర్వాత 1949 సెప్టెంబరులో భారతదేశం తన రూపాయి విలువను తగ్గించింది. పాకిస్తాన్ అప్పుడు తన రూపాయి విలువను తగ్గించడానికి అంగీకరించలేదు. 1955 జూలైలో పాకిస్తాన్ తన రూపాయి విలువను తగ్గించింది. పాకిస్తాన్ రూపాయికి 21 అమెరికన్ సెంట్లకు సమానం చేయడము జరిగింది. భారతదేశం 1949 లో రూపాయి విలువను 21 అమెరికన్ సెంట్లకు సమానముగా తగ్గించింది.

ఈ రెండేళ్ళలోనూ భారత పాకిస్తాన్‌ల పరిస్థితులు ఏ విధముగా వున్నదీ పరిశీలిద్దాం.

యునైటెడు స్టేట్సు ప్రమేయించిన గణాంకపద్ధతులలో భారతదేశ జాతీయ ఉత్పత్తులు సూచి 1958లో 100 అనుకొంటే 1.50లో 70, 1959లో 90 వున్నదని పేర్కొనడము జరిగింది. 1.49లో భారతదేశము రూపాయి విలువను తగ్గించినప్పటినుంచీ తదుపరి అనుసంధానాలలో జాతీయ ఉత్పత్తుల సూచి నూటికి 18.42 వంతులు పెరిగింది. అదే దగ్గరికి బట్టి పాకిస్తాన్ జాతీయ ఉత్పత్తుల సూచి 1950 లో 85, 1955 లో 93 వుంది. అంటే పాకిస్తాన్ విలువను తగ్గించకపోయినా ఆరేళ్ళకాలములో పాకిస్తాన్ జాతీయ ఉత్పత్తుల సూచి నూటికి 8.28 వంతులు మాత్రము పెరిగింది.

కొడు-పైర్లింగు విలువను తగ్గిస్తూ ఐఎమ్ 1949లో నిర్ణయము చేసిన పర్యవసానముగా భారత దేశము రూపాయి విలువను తగ్గించింది. ఆ కాలములో మన ఎగుమతులలో పెచ్చుమెత్తం నైర్మల్యగు ప్రాంతాలకే ఎగుమతిఅవుతున్నదున మరి కూడా రూపాయి విలువను తగ్గించుకోడము అవసరమైనదని అప్పటి ప్రధానమంత్రి (శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ) రేడియో లో ప్రసంగిస్తూ తెలియచేశారు. మన ఎగుమతుల స్థాయి కలకడగా పెరుగుటకు ఆ చర్య అవసరమైనదని కూడా (శ్రీ నెహ్రూ) ప్రకటించారు. దాదాపు ప్రాంతాలకు మన ఎగుమతులను పెంపొందించుకోడానికు డాలరు-రూపాయి వ్యత్యాసానికూడా అవసరమని (శ్రీ నెహ్రూ) సూచించారు.

భారతదేశపరిస్థితి ఇటువంటిదే గనుక పాకిస్తాన్ విలువను తగ్గించకపోయినా ఆరేళ్ళకాలములో పాకిస్తాన్ జాతీయ ఉత్పత్తుల సూచి నూటికి 8.28 వంతులు మాత్రము పెరిగింది.

రూపాయి మారకపువిలువను తగ్గించుట ఫలితంగా, ఆర్థికవ్యవస్థ మెరుగుపడిన దేశం ఇండోనీషియా, 1949 డిసెంబరులో ఇండోనీషియాకు స్వాతంత్ర్యం వచ్చినతర్వాత 1952 ఫిబ్రవరిలో ఇండోనీషియా తన రూపాయి విలువ తగ్గించింది. అంతకుముందు అమెరికన్ డాలరుకు 11.4 రూపాయాలు, ఇంకనీ 8 1/2 రూపాయలకు తగ్గించారు. ఇది దేశఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికు ఈవర్యతోడ్పడలేదు. భారీ సైనికఖర్చు; అంతర ఖర్చులవల్ల ఇండోనీషియాలో ద్రవ్యోల్బణ విలువ తగ్గింపు ప్రక్రియ ఆగలేదు. ఇందుకు డిసెంబరులో మరకపు విలువను ఒక అమెరికన్ డాలరుకు 10 వేల రూపయ్యాలుగా తగ్గించారు. అంతర్జాతీయ ప్రవిధి ఎట్టనవోయం కలుగ చేయలేదు. 1955 జనవరిలో ఇండోనీషియా సమితి నిత్యావసరాన్ని పరుగులుకు క్రిందటి ఆగస్టులో ప్రచారవ్యవస్థ నిత్యవ్యాప్తి కూడా తోసిరాజనది.

పరిశీలకులు తేలికగా చెప్పేదేమంటే, కరెన్సీ మారకపు విలువతగ్గించినందున ఆర్థిక వ్యవస్థ దెబ్బతినుట అని చెప్పడానికి లేదు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి మార్గం విలువతగ్గించుటచర్య తోడ్పడవచ్చు. భారతదేశములో రాజకీయ సుస్థిరతవున్నదున, ప్రభుత్వము ప్రయివేటు రంగాలలో పరిశ్రమలు ఉత్పత్తుల పెంపుదలకు విని యోగిస్తే, ప్రపంచదేశాల సహకార, సహాయం మనకు వున్నందున, రూపాయి మారకం విలువతగ్గింపు, ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతుందనడంలో సందేహంలేదు.

కేరళలో 100 మంది ప్రభుత్వోద్యోగుల రాజీనామా దీక్ష

తిరువనంతపురం, జూన్ 20

కేరళలో నిమ్నతరగతి ప్రభుత్వోద్యోగులు తమ కోరికలను సాధించ

ఐక్యరాజ్య సమితి పటిష్టతకు అమెరికా ఇతోధిక సహాయం

ప్రెసిడెంటు జాన్సన్ హామీ

ఐక్యరాజ్యసమితి, జూన్ 20

ఈనాడు అత్యంత ప్రధాన కర్తవ్యము అగు ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ శక్తిని పటిష్టం చేయుటానే విషయంలో అమెరికా గట్టిగా కృషి చేస్తుంది. అని ప్రెసిడెంటు జాన్సన్ సమితి వారిరోజే పౌరుల సమావేశములో గురువారంనాడు చెప్పారు.

"సంక్షోభాలను శాంతియుతంగా పరిష్కరించటానికి విధానాలు వచ్చినప్పుడు అవి పెద్దవిశాలక్షుబ్ధతనే పాటిని తీర్చటానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను ఈ సంస్థ కల్గి ఉండాలి. ఈ ప్రధాన కార్యాలు నిర్వహించటంలో సమితికి బలంవదలు సమకూర్చుటానికి ఈ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుంది" అని ప్రెసిడెంటు చెప్పారు,

అమెరికా ఐక్యరాజ్య సమితి సంఘము సూపర్యాయర్కులో చేసిన విందులో, ప్రెసిడెంటు ప్రసంగించారు.

నెమ్మదిగా అయినా, కచ్చితమైన ప్రపంచంలో శాంతి భద్రతను సృష్టించగల ఏకైక సంస్థ ఐక్యరాజ్య రాజ్య సమితి అన్నారు శ్రీ జాన్సన్.

ప్రపంచంలో ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి విద్య, ప్రజారోగ్య సౌకర్యాల వృద్ధికి, సాంఘిక ప్రగతి సాధించటానికి, మానవ స్వాతంత్ర్యాల నిస్సందేహను సమితి నిర్వహిస్తున్న అద్భుత కార్యక్రమాలను ప్రెసిడెంటు పేర్కొన్నారు. అయినా జాతి మత, వర్ణ భేదాలు ఆర్థిక అసమానతలు. ఏవుణులంగల వనరులకు కొరతఅవకాశ పరిపరాలపై గుర్తున్న జనాభా సుధ్రతాత్మ్యం, సంపన్న, వర్తమాన దేశాల మధ్య గల క్లిష్ట ఆర్థిక సంబంధాలు వంటి ఎన్నో సమస్యలను పరిష్కరించవలసి ఉన్నది అన్నారాయన.

ఈ సమస్యల పరిష్కారానికి అమెరికన్ నాయకత్వం చేస్తున్న ప్రయత్నాల విషయం. "సమితిని పటిష్టం చేయటానికి ప్రజలు ఆదరణనే ఫలప్రదమయిన సహకారంమీద ఆధారపడి ఉంటుంది. అట్టి సహకార ఆవశ్యకత నేడున్నంతగా మరెప్పుడూ లేదు" అని శ్రీ జాన్సన్ వక్కాణించారు.

ఇండియాలో పేసవి సైన్సు శిక్షణ శిబిరాల క్రమానుగత అభివృద్ధి

న్యూఢిల్లీ, జూన్ 20

విజ్ఞాన శాస్త్ర రంగంలో వస్తున్న సత్వరాభివృద్ధి వర్తమాన పరిస్థితిలో దాని ముఖ్యభూమిక కారణముగా సైన్సు చదువులను అధినాతనం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది. విషయ జ్ఞానం కలిగిన సుశిక్షితులయిన ఉపాధ్యాయులు ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. అప్పుడే విద్యార్థులలో సైన్సుచదువులపట్ల మంచి ఆసక్తి ప్రేరేపించటానికి వీలౌతుంది.

ఉపాధ్యాయుల శిక్షణకుగానుఇండియాలో పాల్గొన్న ప్రత్యేకం వేసవిసైన్సు శిక్షణ శిబిరాలు ప్రయోగాత్మకంగా ప్రారంభించబడినాయి. 1956 లో తొలిసారిగా ప్రారంభించినవాల్గుశిక్షణ శిబిరాలలో 150 మంది సెకండరీ స్కూళ్లసైన్సు గణితశాస్త్ర అధ్యాపకులు శిక్షణపొందినారు.

ఇప్పటినుంచి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమము విస్తరించబడింది. ఈ సంవత్సరం 106 శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈశిబిరాలలో 4201 మంది అధ్యాపకులు శిక్షణపొందుతున్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో 280 మంది అమెరికన్ నిపుణులు పాల్గొంటున్నారు.

ఈశిక్షణ శిబిరాలలో నేర్పేఅంశాల సంఖ్యను కూడా పెంచటం జరిగింది. గతంలో నిర్వహించిన శిబిరాలలో ఇండియాలోని స్కూళ్ళు, కాలేజీల అధ్యాపకులకు జీవశాస్త్రం, సదార్థ విజ్ఞాన శాస్త్రం, గణితం, ఇంజనీరింగు, వగైరా అంశాలలో ఆధునిక పద్ధతులు నేర్పారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన సమస్యగానున్న వ్యవసాయం భూగర్భ శాస్త్రం, ఈయేడాది బోధనాంశాలలో చేర్చబడినాయి.

ఇంజనీరింగ్ టెక్నిక్ అధ్యాపకుల కోసం కూడా ఈయేడు ఎనిమిది శిక్షణ శిబిరాలు నిడుపుకున్నారు. పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి, సివిల్, మెకానికల్ విషయాలలో ఆధునిక పరిణామాలను ఉపాధ్యాయులకు పరిచయం చేయటం ఈశిబిరాలలక్ష్యం.

సైన్సు అధ్యాపకులు తమమధ్య రంగాలలో సైన్సులో నూతనపరిణామాలను గురించి తెలుసుకోనేటందుకు కల్పించటం ఈవేసవి శిక్షణ శిబిరాలు ఉద్దేశం వేసవి సెలవులలోఅయ్యవారాలు పాటు అయా ప్రాంతాల ఉపాధ్యాయులను ఒకచోట సమావేశపరచి, వారికి ఆధునిక పాఠ్యపుస్తకాలను నమకూర్చి, నిపుణులవర్యవేక్షణ క్రింద లేబొరేటరీ ప్రయోగపద్ధతులను పరిచయంచేస్తారు

ఇలా శిక్షణపొందిన ఉపాధ్యాయులు తిరిగి తమ స్కూళ్ళకు కాలేజీలకు తిరిగివెళ్ళి తాము నేర్చుకొన్న ఈ ఆధునిక పద్ధతుల ఆధారంగా విద్యార్థులకు పాఠాలుబోధిస్తారు.

భారతప్రభుత్వవిద్యాశాఖ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, విద్యా పరిశోధన, శిక్షణసంస్థలు జాతీయ సంస్థ, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు ఎస్ ఎ.ఐ.డి.) అమెరికా జాతీయ సైన్సు ఫౌండేషన్ కలసి ఈకార్యక్రమము నిర్వహిస్తున్నాయి.

ఇంతకు ముందులాగే ఈ యేడు కూడా యు.ఎస్.ఏ.ఐ.డి ఈ రాష్ట్రకూటకి 17 లక్షల డాలర్లు, 84 రూపాయలు విదేశాలనుగా ఇచ్చింది. ఆధునిక జీవోరేటరీ సాధన సామగ్రి, ఇందుకు అవసరమైన వస్తువులు, ఫిల్మ్‌లు, టెస్టుట్యూబులు, ఈకార్యక్రమంలో పాల్గొనే అమెరికన్ నిపుణుల ఖర్చులకు ఈవిశిబిరాల ఉపయోగపడతాయి. అమెరికన్ నేషనల్ సైన్సు ఫౌండేషన్ వారు నిపుణులను ఎన్నికచేస్తారు.

అమెరికాలో సైన్సుబోధన పద్ధతుల ఆధునీకరణ 1957 తరువాత పారంభమైంది. జాతీయసైన్సు ఫౌండేషన్ క్రింద అమెరికన్ అధ్యాపకులు కొత్తకోర్సులు రూపొందించే ఉద్యమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం పరంగా నూతనపాఠ్యపుస్తకాలను రూపొందించటం ఆధునిక జీవోరేటరీ పరికరాలు తయారుచేయటం తదితర పనులు ప్రారంభించారు. అన్నిటికంటె ముఖ్యమైనవని ఆధునిక పద్ధతులలో పాఠ్యాయులకు శిక్షణఇవ్వటం.

ఈ ఆధునిక కోర్సులను గత కాలంలో క్రమంగా అమెరికా అంతటా వేళపెట్టారు, అవిధంగా సైన్సు బోధనలోగొప్ప విప్లవముకచ్చింది. ఉదాహరణకు పాఠశాలలో భౌతిక్సు బోధనా పద్ధతులలో పూర్తిమార్పులు వచ్చాయి. ఒకప్పుడు "ఏమి జరుగుతుంది" అన్న విషయంపై పాఠ్యాంశాలు కేంద్రీకరించారు. ఇప్పుడు "ఎందుకు జరుగుతుంది" అన్న విషయంపై అధికముగా శ్రద్ధచూపుతున్నారు. ఈధోరణి మూలముగా గణితం, తదితరశాస్త్రాలలో విద్యార్థులకు శ్రద్ధ అపరిమితంగా పెరుగుతున్నది.

గత పాల్గు సంవత్సరాలలో ఇండియాలో వేసవిశిక్షణ శిబిరాల కార్యక్రమ ప్రగతి ఇండియా అభివృద్ధి కార్యక్రమాలలో సైన్సు ప్రాముఖ్యాన్ని గుర్తించటానికి దోహదకారి అయింది.

ఈశిబిరాలు నిర్వహిస్తున్న భూమి గురించి చెబుతూ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ డి.ఎస్.కొఠారీ "ఇండియా, అమెరికాల మధ్య గొప్ప సహకారానికి నిదర్శనముగా మాత్రమేకాక ఇండియాలో సైన్సు చదువులఅభివృద్ధికి ఎంతగానో ఇవి తోడ్పడుతున్నాయి" అన్నారు.

విశ్వ విద్యాలయ స్థాయిలో బోధనాభాష

ఇం మనుండి క్రమంగా మార్చాలని

శ్రీ ఛాగ్లా వివరణ

న్యూఢిల్లీ, జూన్ 20

విశ్వవిద్యాలయస్థాయిలో బోధనాభాషను ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషలోకి మార్చేముందు సావధానముగా ఆలోచించ వలసివుంటుందని కేంద్ర విద్యామంత్రి శ్రీ యమ్.సి. ఛాగ్లా పేర్కొన్నారు.

ఆయన పత్రికా గోష్ఠిలో ఇక్కడ వ్యవసాయ ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషల్లోకి మార్పు జరుగుతున్నపుడు విశ్వవిద్యాలయాలు కూడా అదే పద్ధతి అవలంబించవలసి వుంటుందని శ్రీ ఛాగ్లా వివరించారు.

జాతీయ సమైక్యతపై త్రిసభ్య చర్చలు

ఇకనుండి తీసుకోగలమని శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 20

జాతీయ సమైక్యత శత్రువులపై ప్రభుత్వం ఇకనుండి కఠినచర్యలు తీసుకోగలదని హోంశాఖ మంత్రి శ్రీ జి.ఎల్.నందా ఉద్ఘాటించారు.

ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థా గతంలో దేశంలో చేర్పాటు ధోరణులకు పోస్సహించిన ఇరు తగిరికీ శిక్షించబడలేదు. కాని ప్రస్తుతం ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ద్వారా ఈ చేర్పాటు ఉద్యమాలను లేదిపే వారిని అణచివేయగలమని హెచ్చరించారు.

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతాలలో, సరిహద్దులలో తాత్కాలికంగా ఏర్పాట్లు తిట్టుకోట్టగా ఉన్నాయని శ్రీ నందా అన్నారు. గత పాక్ దురాక్రమణ సమయంలో ప్రజలు తీవ్ర ప్రతిఘటన కలుగుటుంటారు. శ్రీ నందా పాక్ భూతి తెలుపుతూ పాక్షిక ఆదేశాలు లేకుండా ఐకమత్యతో మెలగాలని కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

కాంగ్రెసుసంస్థ ద్వారా ప్రతి ఒక్క జాతీయవాదికి

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతపూర్, హైదరాబాద్ 18 (ఆం ప్ర)

సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ 3 సం డిప్లొమా కోర్సుల మొదటి సంవత్సరానికి 1966-67కు దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసులు ప్రిన్సిపాల్ కు రు. 2.00 వ్యక్తిగతంగా కాని లేక మనియార్డరుద్వారా రు. 2-25 లు చెల్లించి ఆఫీసు వేళలలో పొందవచ్చును. (పోస్టల్ ఆర్డర్లు స్టాంపులు అంగీకరించబడవు)

పరీక్షకు యోగ్యతలు:

మెట్రిక్యులేషన్ లేక గణితం ఐచ్ఛికంతో హైస్కూల్ ఎస్. ఎస్. సి. లేక హైస్కూల్ ఎస్. ఎస్. సి. టెక్నికల్) లేక సమానమైన పరీక్షప్యాయి మరియు గణితములో (ఐచ్ఛిక సామాన్య) సైన్సు, సోషల్ స్టడీస్‌లో దిగువ సూచించిన కనీస శాతం మార్కులు కలిగియుండవలెను.

(1) షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు 35%
(2) ఇతర అభ్యర్థులకు 45%

అవసరమైన సబ్జెక్టులలో విద్యార్థులే పొందదలచిన మార్కుల యోగ్యతల బాధారం చేసుకొని ప్రవేశం ఇందును.

ప్రవేశానికి అభ్యర్థుల ఎంపిక చేసుకొనుటలో సైన్సు సబ్జెక్టులతో ఎస్. ఎస్. ఎల్. సి. (టెక్నిక్) లేక హైస్కూల్ ఎస్. ఎస్. సి. (టెక్నిక్) లేక ఇంజనీరింగ్ సబ్జెక్టులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పరీక్ష ప్యాయిన అభ్యర్థులకు కొంత వెయిటేజీ గలదు.

వయఃపరిమితి

1-7-66 కు అభ్యర్థులు 15 సం. నిండియు 21 వట్లలోపు వయస్సు కలిగియుండవలెను. షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తరగతుల అభ్యర్థుల విషయములో 3 సం॥ గరిష్ఠ వయఃపరిమితి సడలింపుగలదు.

ఆంధ్రులు తెలంగాణ నివాసులై ఉండి హైదరాబాద్ జిల్లా లేక హైదరాబాద్, సికింద్రాబాద్ నగరముల నివాసులై ఎస్. ఎస్. ఎల్. సి. లేక హైదరాబాద్ జిల్లా తహసీల్దార్ చే నివాసపు సర్టిఫికెట్ పొంది వుండవలెను.

నిర్ణీతఫారములో దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ రుసుము రు. 4/- తో 30-6-66 సా॥ 4-00 గం. వరకు కార్యాలయానికి అందజేయవలెను.

పి. వి. పాల్,
జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండర్ నోటీస్

ఎక్కువరేటు పేర్కొనుచూ ఉపయోగించిన ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ అమ్మకమునకు దిగువ పంతకంచేసిన వారిచే టెండర్ నెంబరు 56 పేర్కొనుచు సీల్డు టెండర్లు ఎ. పి. ఎస్. ఇ. బి. సూపరింటెండింగ్ ఇంజనీర్, జనరేషన్‌కు 5-7-66 సా॥ 3-0 గం. లోపు అందునట్లుగా కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం॥ హాజరయ్యే టెండర్ దార్ల సమక్షంలో తెరువబడును.

టెండర్ ఫారం కాపీలు, బోర్డు ఫీస్ అకౌంటెంట్, జనరేషన్ సర్కిల్ ఎ. పి. ఎస్. ఇ. బి. మింట్ కాంపౌండునుండి సూపరింటెండింగ్ ఇంజనీర్, జనరేషన్ హెచ్. పి. పి. షెడ్యూల్ క్యాంప్ పైన కాస్టు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా పెట్టుకు రు. 5-10 పైసలు చెల్లించి పొందవచ్చును. రద్దాలలో టెండర్ సెట్ పోయినయెడల ఎలక్ట్రిసిటీ బోర్డు బాధ్యత వహించదు.

సూపరింటెండింగ్ ఇంజనీర్
జనరేషన్, హైదరాబాద్.

ఉస్మానియా యల్.యల్.బి. పరీక్షా ఫలితాలు

యల్ యల్.బి (స్పెషియల్)
ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ప్రథమశ్రేణి
142 యస్. రామచంద్రరావు.
49 యస్. ప్రభాకరాచారి. 389 సుమారి కాశీపూర్ 437 వి. గిరిశంకరరావు 20 వి. వి. చలపతిరావు.

ద్వితీయశ్రేణి

1 11 14 39 41 45 52 55 60 67 69 73 76 78 79 80 81 83 83 85 87 89 90 103 106 110 111 114 115 116 131 133 135 146 147 149 151 153 156 157 159 160 163 164 166 169 170 173 177 184 187 193 199 201 203 207 213 224 226 237 242 247 249 252 265 263 263 270 272 275 278 279 282 285 293 297 299 300 306 307 309 312 313 314 316 317 319 321 322 323 326 329 335 340 348 349 354 357 364 366 369 370 373 380 381 384 386 387 392 395 399 401 405 408 411 422 424 425 428 431 440 442 450 457 458 467 477 478 479 480 482 489 490 491 492 496 498 499 513 514 515 516 518 527 530 533 537 538 539 543 547 551 552 553 555 559.

(యల్.యల్ బి ఫైనల్)

ప్రథమశ్రేణి

844 పి. శిష్టారెడ్డి.

ద్వితీయశ్రేణి

622 627 628 634 639 640 646 648 658 660 667 669 671 672 673 682 685 694 701 703 706 707 708 710 711 712 713 715 716 718 720 721 722 723 724 729 730 735 736 737 738 739 740 742 743 746 747 748 750 752 753 754 756 757 758 761 763 769 771 772 777 778 780 781 782 785 788 791 792 794 795 802 811 812 813 814 824 825 833 834 835 838 839 841 843 845 846 847 848 849 852 853 854 855 857 858 859 867 869 870 872 875 878 881 882 883 884 887 888 890 891 893 895 905 906 908 912 921.

మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీ సమ్మె

ప్రశాంతంగా జరుగుతున్నట్లు వార్త

మాచర్ల, జూన్ 20

మాచెర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీలో 16.6.66 నుండి సమ్మె ప్రారంభమైనది.

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ పని వారలు తమ కోర్కెల సాధనకుగాను లోగడ 15 రోజుల నిరాహార దీక్ష 10 రోజుల సమ్మెచేసిన విషయము పాఠకులకు విదితమే. సమ్మె సందర్భములో గౌ॥ కార్మిక శాఖామంత్రి శ్రీ జి. కమిషనర్, తహసీల్దార్ పెద్దల ఎదుట మేనేజిమెంటువారు ఇచ్చిన హామీపై 9-6-66 నుండి సమ్మెను విరమించడం జరిగింది. కాని కర్మాగార కోర్కెలు పరిష్కరించకపోగా హామీలకు భిన్నంగా కార్మికులపై కక్షతో మెమోలు జారీ చేయుట, వేతనాలు కోత పెట్టుట, పాలుగు లక్షలు నష్టపరిహారంగా చెల్లించమని నోటీసులు ఇప్పించడము స్టోరును డి సరుకులు ఇవ్వకపోవడంలాంటి అక్రమ చర్యలకు మేనేజిమెంటువారు పూనుకున్నారు అందువల్ల గత్యంతరము లేక, మేనేజిమెంటువారి అక్రమ చర్యలకు వ్యతిరేకంగానూ, కార్మికుల కోర్కెల పరిష్కారానికి, ఈ రోజు నుండి సమ్మె చేయుచున్నాము. ఈ సమ్మె నిర్వహణకు రెండు యూనియన్లకు సంబంధించిన కార్యకార్యాచరణ సమితి అధ్యక్షులు సమస్తుంది. ఫ్యాక్టరీలోను, కాలనీలో మరి పని చేయుచున్న 12 వందల మంది పని వారలు మూడవ నూనుమంది సమ్మెలో పాల్గొంటున్నారు, సమ్మె చాలా శాంతియుతంగానూ అయ్యవడంగానూ నడుస్తున్నట్లు కార్యకార్యాచరణ సమితి ప్రకటించింది,

---

శంకరంపేట హైస్కూల్ విద్యార్థి డిబార్

హైదరాబాదు, జూన్ 20

శంకరంపేట జిల్లా పరిషత్తు హైస్కూలుకు చెందిన రుక్మిణీదేవి అనే విద్యార్థిని ఒక సంవత్సరం పాటు పరీక్షలకు డిబార్ చేశారు.

గత ఏప్రిల్ 24న పరీక్షా ఫలితాలు వెలువడినవెంటనే రుక్మిణీదేవి టీచర్లను బాధా దుర్భాషలాడినట్లు ఆరోపించబడింది. మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి ఈసంఘటనపై విచారణ జరిపి రాష్ట్ర విద్యాశాఖాధికారికి రిపోర్టు పంపగా పైచర్య తీసుకోబడినది.



హైదరాబాదు

బుధవారం జూన్ 22

(405.4 మి 740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 వందే మాతరము భక్తిగీతము వార్తలు వివరణ, 6-10 భక్తిరంజని, 6-40 అం॥బా॥, 6-45 సూక్తిముక్తావళి, 6-50 బాదరాయణి 7-00 తె॥బా॥, 7.15 సోలో శ్రీ బాలకర్మ పయోలిన్ 7.45 బాపూరావ్ తో పిఖయాల్ 8-00 అం॥బా॥, 8-15 హిం॥బా॥ 8.30 జలి అర్పర్ ఖాన్ సరోద్ 9.00 వాతావరణ సూచన, సమాచార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం 1-30 అం॥బా॥, 1-40 చిత్రపథ్ సెట్ 1-50 తె॥బా॥, 2-00 వాతావరణ సూచన, 2-10 ఉ॥బా॥, 2-30 కన్నడ పాటలు 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ప్రాంతీయ ప్రకటనలు, 5-35 లలిత సంగీతం పి శ్రీధర్ 5-50 పద్యపఠనం 6-00 అం॥బా॥ 6-15 హిందీపాట కార్యక్రమాలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతి కథ, 6-30 భావ సంయుక్త విషయాలు 7-00 తె॥బా॥, 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 7 30 చిత్రసీమ 7-45 కాలచక్రం మరి కర్తవ్యం ప్రసంగం 7.55 విరామ సంగీతం 8-00 కావలా సూచి వాయిక 8 30 ప్రాదేశిక సంగీతం 8-55 వస్తుశాంతి, 9-00 అం॥బా॥ 9-15 తి॥బా॥, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9.45 బాపూరావ్ తో పిఖయాల్ 10-00 నవరస్ ఉర్దూలో కార్యక్రమము 10-30 జం॥బా॥ 10 35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వత్తి, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వత్తి, 9 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వత్తి 2-10 శాస్త్రీయ గాత్ర సంగీతం 2-30 హైదరాబాదు ఎ వత్తి, 2.30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 హైదరాబాదు ఎ వత్తి, 7-00 తె॥బా॥, 7-15 హైదరాబాదు ఎ వత్తి, 9-15 ఫోకస్, 9.30 హైదరాబాదు ఎ వత్తి 9.45 సోలో శ్రీ బాలకర్మ పయోలిన్ 10.30 హైదరాబాద్ ఎ వత్తి, 10-15 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి 840 కిలోసైకిళ్లు

ఉ॥ 6-00 వందేమాతరం శుభోదయం, ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-40 అం॥బా॥, 6-45 సూక్తిముక్తావళి, 6-50 బాదరాయణి 7-00 తె॥బా॥, 7-15 హైదరాబాదు వత్తి, 7-45 హిందీ పాఠము 8-00 అం॥బా॥, 8.15 హిం॥బా॥, 8-30 హైదరాబాదు వత్తి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం 1-30 అం॥బా॥, 1-40 హిం॥బా॥, 1-50 తె॥బా॥, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, పద్యపఠనం 6-00 అం॥బా॥, 6-05 బాదరాయణం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతి, 6-30 పంట సీమలు 7.00 తె॥బా॥, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతము, 7-30 నేను నా కవిత, పద్యవిరామపఠన వేయిపడగల విశ్వకళ విశ్వబాధ సత్యనారాయణగారితో పరిచయం పరిచయకర్త అవంట జానకిరామ్ 8-00 జాతీయ 8-30 చిత్రపథం గిడి ఫిల్మ్ సంగీతం 8.55 వస్తుశాంతి, 9-00 అం॥బా॥, 9-15 ఫోకస్, 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 అమృత వరి ది 10.30 అం॥బా॥, 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

పది సెకండ్లలో ఫిల్మ్ డెవలప్‌మెంటు

లెనిన్‌గ్రాడ్, జూన్ 20

(టాస్) సినిమా ఫిల్మ్‌లను పది సెకండ్లలో డెవలప్ చేయవచ్చును. లెనిన్‌గ్రాడ్ చలన చిత్ర ఇంజనీరింగు సంస్థ పరిశోధకులు రూపొందించిన ఒక పద్ధతి ద్వారా యిది సాధ్యం అవుతుంది.

డెవలపర్, ఫిక్సింగ్ పదార్థాలు రెండూ కలిసివున్న ఒక ద్రావణంలో ఫిల్మ్‌ను కడగడం ద్వారా యిది సాధ్యమవుతుంది.

చంద్ర లోకంలో శీతల రాత్రిని సర్వేయరు తట్టుకోగలుగుతున్నది

వాషింగటన్: జూన్ 20

చంద్రలోకములో దిగిన అమెరికన్ సర్వేయర్ వ్యోమనౌక చంద్రలోకపు ఆవేశకాగుతులు, అనేక పగళ్ళు పనిచేయగలదని శాస్త్రజ్ఞులు గురువారమువాడు చెప్పారు. చంద్రలోకములో ఒక పగలు, ఒక రాత్రి భూలోకములో నాలుగువారాలకు సమానం.

ఈ 630 పౌండుల వ్యోమనౌక పంపిన శాస్త్ర సమాచారాన్ని గురించిన ప్రాథమిక పరీక్షల ఆధారిత తర్వాత ప్రతిభా విశేషజ్ఞుల సమావేశములో ఈ ఆశ్చర్యకరమైన ప్రకటన చేశారు. సర్వేయరు జూన్ 22 తేదీన చంద్రలోకపు సీ ఆఫ్ స్టార్మ్స్‌లో సురక్షితముగా దిగింది.

సర్వేయరు చంద్రలోకం పరిసరాలకు సంబంధించిన 10,885 ఫొటోలు పంపి చంద్రునిపై చీకటి పడటముతో పనిచేయటం మానుకొన్నది. చంద్రలోకములో రెండు వారాలకు సమానం.

చంద్ర లోకములో రాత్రి పూట ఉష్ణోగ్రత మైనస్ 2 వందల డిగ్రీల ఫారెన్‌హైట్ ఉంటుంది. ఇంత శీతల వాతావరణాన్ని సర్వేయరు బాగా తట్టుకొంటున్నట్లు సమాచారం అందిందని సర్వేయరు కార్యక్రమం మేనేజరు రాబర్టు తె. పార్క్స్ చెప్పారు.

సర్వేయరులోని అతి సున్నితమైన ఎలెక్ట్రానిక్ సాధనాలు, తీసుకొన్నటి రేలు చంద్రుని రాత్రిపూట అతి శీతల వాతావరణాన్ని తట్టుకొని నిలిచి, చంద్రలోకములో సూర్యోదయమయినప్పుడు పనిచేయగలవని, ఇట్లా చంద్రునిలో అనేక రాత్రులు, పగళ్లు గడచి తీవ్రమైన ఉష్ణోగ్రత మార్పుల వల్ల దాంట్లోని సాధనాలు మందగించే వరకు అట్లాగే పనిచేస్తుందని అతను చెప్పారు.

పత్రికా విలేకరుల సమావేశములో శాస్త్రజ్ఞులు తెప్పించిన విశేషాలివి

— చంద్రగోళపు ఉపరి తలంపై ధూళి పొరలేదు.

— మనుషులతో పంపే వ్యోమనౌక చంద్రలోకములో సురక్షితముగా దిగగలదు.

— చంద్రోపరి తలంపై మనిషి సురక్షితంగా నడవ వచ్చు. ఉల్కాపాతంవల్ల పర్వతే శనవదని గోతులలో పడిపోయినప్పుడు భయం లేకుండా అక్కడ విహరించవచ్చు.

— సర్వేయరు దిగినచోటు పక్కనే చదునైన ప్రదేశం.

— చంద్రలోకంపై గరువు ప్రాంతం కొత్తగా దున్నిన పొలములాగా ఉంటుంది.

తొలిసారిగా చంద్రోపరితలంపై రంగురంగుల భూమిని కూడా శాస్త్రజ్ఞులు చూపారు ఒకచోట ఎర్రగా ఉన్నది. మరో చోట బూడిద రంగుగానూ ఉన్నది.

అసలు సర్వేయరు తీసింది తెలుపు, నలుపు ఫొటోలే వీటిని భూతల శాస్త్రజ్ఞులలోని లేబొరేటరిలలో టింటు చేశారు.

సర్వేయరు తుపిన ఫొటోలు పోలియట్ లూనార్ 9 తీసి పంపిన ఫొటోలకంటే ఉపయోగకరమయినవని ఈ కార్యక్రమ శాస్త్రజ్ఞుడు డాక్టర్ లియొనార్డు జాన్ లూనార్ జియోలిస్టు డాక్టర్ యూజిన్ షోమేకర్ చెప్పారు.

— సర్వేయరులోని కెమెరా చంద్రోపరి తలానికి 6 అడుగుల ఎత్తున ఉండి విస్తృత ప్రాంతాన్ని ఫొటో తీయగలిగింది. కాగా పోలియట్ లూనా చంద్రునికి నేలకు అతిసమీపాన ఉండటమువల్ల 100 గజాల పరిధిని మాత్రమే చూడగలిగింది.

— సర్వేయరు కెమేరా తీసిన ఫొటోలు లూనా తీసిన ఫొటోలకంటె రెట్టింపు స్పష్టముగా ఉన్నాయి.

— సర్వేయరు కాళ్ళు చక్రపు చదునైన ప్రదేశం.

— చంద్రలోకంపై మనిషి నేలలోకి దిగినందువల్ల చంద్రోపరితలంపై పొర దిగువన ఉన్న ప్రాంతాన్ని గురించి కూడా శాస్త్రజ్ఞులు తొలిసారిగా తెలుసుకోగలిగారు.

---

22 రోజులు మంచులో పడివున్న కుక్క

మాస్కో, జూన్ 20

(నొవోస్తి) మోల్దావియా సమితి వ్యవసాయ క్షేత్రానికి చెందిన ఒక కుక్క ఆ క్షేత్రాన్ని విడిచి దూరంగా పోయినప్పుడు పెద్ద మంచు తుఫానులో చిక్కుకుని 22 రోజులు మంచు కింద కప్పబడిపోయివుంది. ఆ తరువాత రైతులు అక్కడ మంచు తవ్వుతుండగా అది బైటపడింది. ఆశ్చర్యమేమిటంటే 22 రోజుల తరువాత కూడా ఆ కుక్క బతికే వుంది

మోల్దావియను శరీర శాస్త్రజ్ఞులయిన ఆచార్య ఎ. జాల్కోవ్ ఇందులో ఆశ్చర్యపడవలసినదేమీ లేదని, జాగరణానికి నీరు గడపవుంటే కుక్కలు ఆహారంలేకపోయినా యెక్కువ రోజులు జీవించి వుండగలవని అంటున్నారు.

ఈ పనిచేయడానికి ఆటలమైన యంత్ర పరికరాలేవీ అవసరం లేదు. "టర్బో ఎక్స్‌రోటర్" ప్రమాదం కూడా వుండదు.

గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

గుంటూరు, జూన్ 20

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు కార్యకర్తలు వీవర్స్ సొసైటీల ప్రతినిధులు, మాస్టర్ వీవర్ల సంయుక్త సమావేశము గుంటూరులో ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ అప్రైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ పర్వతరెడ్డి ఆదినారాయణ గారి అధ్యక్షతన జరిగింది.

ఈమధ్యలో చేనేత పరిశ్రమను గూర్చి ఇటీవల భారత పర్యటనకు ప్రకటించిన రాష్ట్రాలవారి పవర్ మగ్గాలతోయింపులపైన జరిగిన ఇతర అంశములపైది వివరముగా చర్చలు జరిపి చేనేత పరిశ్రమకు వస్త్రములకుగల వర్ధకిలో ఈ పవరుమగ్గాల సమస్యపై ఒక నిర్ణీతమైన పంథాను ప్రభుత్వము వారికి సూచించుటకై త్వరలో మంగళగిరిలో జిల్లా చేనేత కాంగ్రెసు మహాసభను జరపుటకు తీర్మానించారు.

రెండురోజులు జరిగు ఈ మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక, పరిశ్రమల మంత్రి డా॥ దేవరాజ్ రెడ్డి అఖిలభారత చేనేత సలహా బోర్డు సభ్యులు శ్రీ మూడాని సోమప్ప, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ, గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొండా వాసుదేవరెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు గారలను ఆహ్వానించుటకు పరిగ్రహముగా తీర్మానించారు.

ఈ సమావేశములో ఆహ్వానసంఘమును కూడా పరిగ్రహముగా ఎన్నుకున్నారు.

అఖిలవాదిక మ్యూనిస్టులు కాంగ్రెసును వోడించడము ఆధ్యమతు

శ్రీ బసవ పున్నయ్య ప్రకటన

తెనాలి, జూన్ 20

కాంగ్రెసుపార్టీ పైకి కనిపిస్తున్నంత బలమైనదేమీ కాదని, రాబోవు జనరల్ ఎన్నికలలో వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసును అఖిలభారత కమ్యూనిస్టులు ఓడించడం తథ్యమని గతరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, పార్లమెంటేరియన్ శ్రీ యమ్. బసవపున్నయ్య ప్రకటించారు.

కాంగ్రెసులో ప్రస్తుతం యోగ్యమైన నాయకత్వమేదీలేదని అనుటవల్ల కాంగ్రెసును ఓడించడం అదిసులభమనీ కూడా ఆయనవక్కాణించారు.

కాంగ్రెసు ప్రభుత్వపాలన ఉన్నంత వరకు ప్రజల జీవితాల్లో అభివృద్ధిరావడం అసంభవమనీ, రైతులకుమ్ పాధమిక హక్కులు కాపాడుకునేందుకు తిరుగుబాటు విధానాలు అవలంబించక తప్పదని పార్లమెంటేరియన్ శ్రీ బి. టి. రణదివే హెచ్చరించారు.

ప్రభుత్వంఅనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు కమ్యూనిస్టుసంచలనము లేవదీయగలదని రూపాయి తగ్గింపునకు నిరసనగా ఈ నెల 21న కలకత్తాలో కార్మికులు ప్రజా ప్రదర్శకులు తాము నిర్వహించుటకు బెంగాల్ అఖిలవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్ దాస్ గుప్త తెల్లడించారు.

21వ మహత్తర వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: వి. పుల్లయ్య
సంగీతం: ఘంటసాల

నా॥ యస్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, రోజారమణి.

సాగర్ - హైదరాబాద్
ఆటలు: 3-15, 6-00, 9-30

ప్రభాత్ - నిజామాబాద్
వెంకటలక్ష్మి - ఖమ్మం
-త్రిలా విశ్వక్స్ తిలక్

నేడే చూడండి

నవరాత్రి

అమరావతి చిత్రాలవారి;

పాదుకా పట్టాభిషేకము

నా॥ కాంతారావు, కాంతయ్య, ఘోరబాబ్, దూళిపాళ రమణారెడ్డి, కృష్ణకుమారి, సూర్యకాంతం వగైరా.

సంగీతం: ఘంటసాల

కమల్ - హైదరాబాద్ | రాజేశ్వర్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30
మరియు సుందర్ - ఖమ్మం

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74515

ప్రతి రోజు

ఉ॥ 10-30 లకు

దేశద్రోహి

(తెలుగు)

నా॥ ఎన్. టి. రామారావు, కాంతారావు, రేలంగి, దేవిక, జానకి.

రేట్లు: 60 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80

10వ వారంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్ (కుచారా) సమర్పించు

దాదిమా

(కలర్)

విజ్ఞాన దర్శకులు: యల్. వి. ప్రసాద్

సంగీతం: రోషన్

నా॥ అశోక్ కుమార్, బిహారీ.

రాయల్ - హైదరాబాద్ | నటరాజ్ - సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15 9-30
మరియు సాదియా - పారంగాబాద్

కమల్ - హైదరాబాద్

నేటినుండి గురువారం వరకు

ఉ॥ 11-30 కు

పల్లెటూరి పిల్ల

(తెలుగు)

నా॥ నాగేశ్వరరావు, అంజలి, యన్. టి. రామారావు.

జూలై నెలని జ్ఞాపకముంచుకోండి!

ఇది అందరికి లాభసాటి అయిన నెల

యూనిట్లను ప్రత్యేకమయిన, అనువైన ధరకి—
ఒక యూనిట్ రూ 10/- చొప్పున కొనండి.
ఈ మహదవకాశం పరిమితమయిన కొంత కాలంవరకే వుంది.

జూలై 1 నుండి 30 వరకు

అన్ని లాభాలను పొందండి.

- మూల ధనానికి భద్రత
- ఎప్పటి కప్పుడు లాభాలు
- నగదుగా మార్చుకొనడానికి సౌలభ్యం
- అమూల్యమైన పన్ను మినహాయింపులు. రూ. 1000 వరకు రాబడి పన్ను నుండి మినహాయింపు లభిస్తాయి. యూనిట్లపై మీరు సంపాదించే సొమ్ము ఆర్జించిన సొమ్ము క్రింద పరిగణించ బడుతుంది; మరియు మూలంనుండి పన్ను తగ్గింపు వుండదు.
- ఇష్టమైన యూనిట్లు కొనడం చాలా సులభం.

మొట్టమొదటి సారిగా, యూనిట్లు, 14,000 పోస్టు ఆఫీసులలో అమ్మబడతాయి. ఇవి వాణిజ్య బ్యాంకుల పెద్ద పెద్ద, 4,000 బ్రాంచీలలో కూడా లభిస్తాయి. ఇవి దేశమంతటా ఏజెంట్లు, రిజిస్ట్రార్లు స్టాక్ బ్రోకర్లవద్ద, లభిస్తాయి.

మీ మూలధనాన్ని పెంచడానికి 'తిరగ పెట్టుబడి ప్రణాళిక' ద్వారా లాభం పొందండి.

మీరు యూనిట్లనుండి వచ్చే సొమ్మును, మరిన్ని యూనిట్లలోకి తిరిగి పెట్టుబడి పెట్టమని మీరు యూనిట్ ట్రస్టును కోరండి. ఈ యూనిట్లు మీకు ప్రత్యేకమైన అనువైన ధరకి- ఒక యూనిట్ రూ 10/- కి లభిస్తాయి.

ఉత్తమమైన దానిలో పెట్టుబడి పెట్టండి-యూనిట్ ట్రస్టులో పెట్టుబడి పెట్టండి

పూర్తి వివరాలకి, భద్రంగా సురక్షితంగా యింకా ఎక్కువ సొమ్మును ఎలా చేసుకోవాలో సలహా పొందడానికి దగ్గరికి వ్రాయండి:

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

బొంబాయి లైఫ్ బిల్డింగ్, 45, వీర్ నారిమన్ రోడ్, బొంబాయి-1.
• 8, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా-1. • రిజర్వు బ్యాంక్ బిల్డింగ్, మద్రాసు-1.

OA-6547

వరంగల్ జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళనం

ఆహ్వానసంఘాధ్యక్షుని విజ్ఞప్తి

వరంగల్, జూన్ 20

వరంగల్ జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళన ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కూచన రాజిరెడ్డిగారు యీ ప్రకటి స్తూ ఇట్లు తెలుపుచున్నారు.

వరంగల్ జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళనము జూన్ 24, 25 శుక్రశనివారములలో వరంగల్ నగరంలో కరీమాబాద్ రోడ్డులో యున్న ఉన్నిపాలి పారిశ్రామిక సహకార సంఘ ఆవరణలో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగారి అధ్యక్షతనజరుగును. యీమహాసభను రోడ్డురవాణా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వి.వి. రాజారావు ప్రారంభింతురు యీసమ్మేళనములో ఆంధ్రతెలంగాణ చేనేత సహకారసంఘాల ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ హనుమన్తరావుగారు కూడా పాల్గొంటారు. యీసమ్మేళనములో చేనేతపరిశ్రమ చేనేతఉద్యమభవిష్యత్తు నిర్మాణము చేనేతహక్కులు మున్నగు ముఖ్యాంశములపై చర్చలుజరుపుటకు గాను సమ్మేళనాన్ని ఏర్పరచనైనది. కావున సోదర చేనేత కార్యకర్తలకు ఆహ్వానములు అందనిచో యీ ప్రకటనే ఆహ్వానముగా భావించి ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు యీ సమ్మేళనములో పాల్గొనగలరని కోరుచున్నాను

చేటిరాత్రి — చేటిరాత్రి

చారు చిత్రా సమర్పించు: * మమత * (ఈస్టుమన్ కలర్)

తారాగణం: శ్రీ అశోక్‌కుమార్, ధర్మేంద్ర, సుచిత్రాసేన్, బాలీపాత్ర ప్రకవర్తి, సహనా సన్యాల్, దేవిడ్, అనిత్ సేన్, భాయాదేవి ప్రతిమాదేవి, బివిక్ గుప్త, జహర్ రాయ్.

దర్శకత్వం: అనిల్ సేన్ — సంగీతం: రోషన్ — పాటలు: మజ్రూ

జమ్‌షిద్ మహల్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

మొదటివారం రోజూ 4 ఆటలు: 11.30, 2.30, 6.00, 9.30 | రోజూ 3 ఆటలు: 3.15, 6.15, 9.30

ఆటల సమయాలలో ఉన్నత 2 తరగతులకు అడ్వాన్సు బుకింగ్

మరియు లిబర్టీ - నాంపల్లి — అలంకార్ - బాలాపూర్ — అశోక్ దేశాయ్ అండ్ కం. రిలీజ్

విజయవంతమైన 6వ సంయుక్త వారం

శ్రీవిఠల్‌ప్రొడక్షన్స్ వారి

అగ్నిపరీక్ష

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: వి విఠలాచార్య — సంగీతం: విజయ కృష్ణమూర్తి

తారాగణం: ఎన్.టి. రామారావు, రాజశ్రీ, వాణిశ్రీ, ముక్కామల, రామదాస్ (కొత్త నటుడు), రమణారెడ్డి, సుధామాల (కొత్త నట), బాలకృష్ణ

అశోక్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3.30, 6.00, 9.30

మరియు 3వ వారం! లక్ష్మి - వరంగల్ - పూర్ణా విక్చర్స్ రిలీజ్

తప్పక చూడండి!



ఆత్మాభిమాన

బిల్లా గోరింకా

నిర్మాత దర్శకుడు ప్రత్యగాత్మ — సంగీతం రాజేశ్వరరావు

దీపక్ హైదరాబాద్ 2.00, 5.45, 9.30 — అలంకార్ సికింద్రాబాద్ 2.00, 6.00 9.30 — శ్రీనివాస్ వరంగల్

కళకళలాడే తైచుంగ్ వేటివ్-1

పుట్టెడు ధాన్యమిచ్చే పొట్టిమంగడం: "తైచుంగ్ నేటివ్"

"తైచుంగ్ నేటివ్-1" వంగడం అధికమయిన దిగుబడులనిస్తుంది. దాని మొక్క పొట్టిగా ఉంటుంది. రసాయనిక ఎరువులు ఇతోధికంగా వేసిన అది వాలిపడిపోదు. ఈమొక్క బాగాదుబ్బు చేసి పెద్దపిలకలు వేస్తుంది. దీనికి అగ్గితెగులు ప్రమాదం కరోధించుకునే శక్తి ఉన్నది

తైచుంగ్ నేటివ్-1 ధాన్యపుగింజలు ఆరుపుగా ఉంటాయి మిల్లులో శుభ్రపరిస్తే మిగతా భాగాన్నపురకాలు మారుజిస్తాలకు 66-68 జిస్తాల బియ్యాన్ని వేగాగా తైచుంగ్ నేటివ్-1 77 జిస్తాలబియ్యాన్నిస్తుంది. దీనిలో మాంసకృత్తులపాలు యెక్కువ బియ్యం తెల్లగా ఉంటాయి వండితే ముద్దఅవదు.

అన్ని ఋతువులలోనూ ఈ రకం పండుతుంది. ఇంతవరకు ఈరకం పైరు ఎక్కడవేసినా ఆయా ప్రాంతాల మేలి రకాలను మించిన దిగుబడులు నిచ్చింది తైచుంగ్ నేటివ్-1 వంగడం.

మిగతా అన్ని పైర్లకు వలెనే తైచుంగ్ నేటివ్ కూడా అద్భుతమూ ప్యాకేజీపద్ధతుల ననుసరించి సాగుచేస్తే మీకు అత్యధిక దిగుబడుల నివ్వగలదు. ఆ ప్యాకేజీ పద్ధతులేమిటో ఈ క్రింద చదవండి:

విత్తనాలను చల్లేముందు

చల్లేముందుగా విత్తనాలను మందు పట్టించండి. 20 పౌండుల విత్తనాలకు 5 గ్రాముల స్ట్రెప్టోపెన్సిన్, 10 గ్రాముల పెట్టబుల్ పెరిసాన్ కలపండి. ఈమందులు రెంటిని 4 గ్యాలన్‌ల నీటిలో కలిపి ఆ మందు నీటిలో విత్తనాలను పోయండి. పైకితేలిన విత్తనాలను పారవేయండి. ఒకరాశిలో విత్తనాల మీద మందు నీటిలోనే ఉంచండి. మరుసటిరోజు ఉదయం ఆవిత్తనాలను అయటకు తీసి 53-54 డిగ్రీల ఉష్ణోగ్రతగల 4 గ్యాలన్‌ల వెచ్చటి నీటిలో పోయండి. ప్రతి అయిదు నిముషాలకొకసారి చేతినిండా ఈవెచ్చటి నీటిలోకి పోస్తూఉండండి. ఇట్లా చేయడము వలన ఆ వెచ్చటినీటి ఉష్ణోగ్రత గ్రి పోకుండా 51, 52 డిగ్రీల ప్రాంతంలో ఉంటుంది ఇట్లా ఆవిత్తనాలు అరగంటసేపు వెచ్చటి నీటిలో ఉన్న తరువాత వాటిని అయటకు తీయండి. ఇప్పుడవి చల్లడానికి సిద్ధంగా ఉన్నాయి.

ఎత్తయిన వారుమడులను సిద్ధంచేయండి

వారుమడి భూమిని చక్కని పదునుకు వచ్చేటట్లు దున్నండి. వాలుగు అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవూ (పొడవును మీ అవసరం బట్టి మార్చుకోండి) గలిగి ఎత్తుగా ఉన్న వారుమడులను సిద్ధం చేయండి, వారు మడి సిద్ధంచేసే ముందుగా ప్రతివంటచెరకు పుడుగుల భూమికి ఒకపౌను అమ్మోనియం సల్ఫేట్ (లేదా దానికి సమానమయిన మరో నత్రజని ఎరువు) ఒక శాతైడు పొడిచేసిన కలిపివేసి మూడు ఫాస్ఫేటు, ఒక పౌను చొప్పున వేయండి

వండనగరపుఅడుగుల వైశాల్యములగల మడికి 250 గ్రాముల చొప్పున విత్తనాలను తెచ్చేసి అంగుళాల ఎడముండ్ల వరుసలలో చల్లండి.

వారుమడిని కాపాడండి

చీడపురుగుల నుండి తెగుళ్ళనుండి వారుమడిని కాపాడండి. ఇందుకయి 3.6 సి.సి.ల 46.7 శాతము పెరాథియాన్ (లేదా 9 సి.సి.ల 20 శాతము మిథైల్ డిమెటాన్)ను 1 గ్యాలన్ నీటిలో కలపండి ఒక ఎకరా వారుమడికి 80 గ్యాలన్ల మందు అవసరం. వారు చల్లిన 15 రోజులకు ఈ మందు చల్లండి.

ఊడేముందుగా ఇట్లాంటి మందునే తయారుచేసి దాని లో గ్యాలన్‌కు 22.5 గ్రాముల చొప్పున కాపర్ ఫంగిసైడ్ కలిపి చల్లండి.

పొలాన్ని బాగా సిద్ధంచేయండి

అవసరమయితే నీరుతీసివేయడానికి వీలుండే భూములలోనే తైచుంగ్ నేటివ్-1 రకం వరిని సాగుచేయండి ఊడేముందుగా పొలాన్ని శ్రద్ధతో సిద్ధంచేయాలి. ఎకరాకు 5 00 పౌన్ల చొప్పున పశువుల పెంటగానీ పచ్చిరొట్టగాని వచ్చియాకు ఎరువుగాని వేయండి.

ఆఖరుసారి పొలాన్ని దమ్ముచేసే ముందుగా-ఎకరాకు 800 పౌన్ల సూపర్ ఫాస్ఫేట్, 80 పౌన్ల యూరేట్ ఆఫ్ పొటాష్, 280 పౌన్ల కేల్షియం అమోనియా నైట్రేట్ లేదా అమోనియంసల్ఫేటు లేదా 104 పౌన్ల యూరియా వేయండి.

అంతర కృషి

20-25 రోజుల వయసుగల వారు మొక్కలను నాటండి. పాడుకు రెండు మొక్కల చొప్పున నాటండి. వరుసల మధ్య దూరం 9 అంగుళాలూ పాదుల మధ్య దూరం 4 అంగుళాలూ వుండాలి.

ఆపాను వీడర్ (కలుపుతీసే పని ముట్టు)-వారు నాటిన 15 రోజుల తర్వాత అంతర కృషి చేయండి పాదులకు పడుమవున్న కలుపుమొక్కలను చేతితో తీసివేయండి.

ఎరువులు మందులు

మొక్కకంతి వేయలోయేటప్పుడు పైరుకు-ఎకరాకు 150 పౌన్ల అమోనియం సల్ఫేటు లేదా కాల్షియం అమోనియం నైట్రేటు లేదా 64 పౌన్ల యూరియా వేయండి.

నాటు నాటిన 15వరోజు 30వరోజు 45వ రోజు, 60వ రోజు పైరుమీద మందులు చల్లాలి

ఒక గ్యాలను నీటిలో 2.6 సి.సి.ల 46.7 శాతం పెరాథియాన్ (లేదా 9 సి.సి.ల 20 శాతము మిథైల్)ను కలపండి. ఈ మందు ఎకరాకు 40 గ్యాలనులు చల్లండి, మొదటిసారి, రెండవసారి పైరుపై ఈమందుచల్లండి

మూడవసారి చల్లడానికి 1 గ్యాలను నీటిలో 1.2 మిల్లిగ్రాముల స్ట్రెప్టోపైక్లిన్ కలిపి మందు సిద్ధంచేసుకోండి

ఒక గ్యాలన్ నీటిలో 12 సి.సి.ల 20 శాతం ఎండోసల్ఫాన్, 22.5 గ్రాముల 50 శాతం కాపర్ ఫంగిసైడ్ చొప్పున కలిపి-ఎకరాకు 60 గ్యాలన్ల మందు నాల్గవసారి చల్లండి నాల్గవసారి ఈ మందు చల్లడానికి మారుగా ఎకరాకు 400 గ్రాముల 'అండిస్' అనే మందు పలుకులను- పొలంలో రెండు లేదా మూడంగుళాల ఎత్తునవున్న నీటిమీద సరిసమానంగాపడేటట్లుచల్లండి. 24-48 గంటలతర్వాత పొలానికి నీరు పెట్టండి. సంగిసైడ్ విడిగా చల్లండి.

మీ ప్రాంతంలో గడుక అగ్గి (మెడవిరుపు తెగులు) వుంటే మొదటిసారి, రెండవసారి చల్లేముందులకు గ్యాలన్‌కు 22.5 గ్రాముల చొప్పున 50 శాతము కాపర్ ఫంగిసైడ్ కలిపి మరీ చల్లండి

నీరు పెట్టడం

పూతబాటిన రెండవలేదా మూడవ రోజునుండి 15రోజులదాక ఒకటిన్నర లేక రెండంగుళాల ఎత్తున నీరు పొలముతో వుంచండి, పైరుకు 25 రోజు లయ్యాక నీరంతా తీసివేసి కొద్దిగా ఆరనివ్వండి మళ్ళీ నీరుపెట్టి పాటిన 30వ రోజునుండి 3 అంగుళాల మట్టము నీరుండేటట్లు చూడండి.

గింజలు గట్టిపడ్డాక నీరు పూర్తిగా తీసివేయండి,

కోతలు

పైరు సిద్ధమవగానే కోత మొదలెట్టండి లేకపోతే ధాన్యపు గింజలు రాలిపోతాయి. కాయగానే గింజలను ఎండబెట్టండి లేకపోతే అవి అంకురించవచ్చు.

అవిగాక ఇంకేదయినా సలహాలు కావాలంటే మీ ప్రాంతపు వ్యవసాయ విస్తరణాధికారి గారి గ్రామ సేవక్ గారి తోడ్పడగలడు.

ఈ సలహాలన్నీ పాటించి పైరుచేస్తే తైచుంగ్ నేటివ్ నీకు అత్యధికమైన దిగుబడినిస్తుంది. జేజమంతా హెచ్చు దిగుబడి రకాలను పరిశీలించి ఆహార ధాన్యాల లోటులేకుండా చేస్తున్నారు ఆ మహాయజ్ఞములో మీరు ఒక భాగస్తులు కండి భరతమాతను అన్న పూర్ణగా చేయండి!!

(యఫ్. ఐ. యు.)

ప్రాథమికశిక్షణకు ఉపయోగపడుతున్న ఇంజనీరింగ్ నైపుణ్యాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచించారు. ఖమ్మంలో విద్యా ప్రగతిని అభినందిస్తూ, శ్రీదాచల ప్రాంతంలోని ప్రగళ్ళపల్లి పాఠశాల మాదిరి పాఠశాలగ ఉదాహరించారు.

సమావేశాన్తమున జిల్లాగైడెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వి. రామకృష్ణారావు కృతజ్ఞతాభినందనములర్పిస్తూ, యీ విద్యాసంవత్సరం డైరెక్టర్ సూచనల ప్రకారము విద్యాసంవత్సరముగ నిర్వహించి మాతన ఫలితాలు సాధించాలని అభ్యర్థించారు

ఖమ్మంకు ఒకరోజు కార్యక్రమంపై విచ్చేసిన విద్యాశాఖ డైరెక్టరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయములో సిబ్బందినుద్దేశించి ప్రసంగిస్తూ పాలనా కార్యమును తొలగించి, ప్రతి వైల్ వ్యక్తిగత శ్రద్ధతో పరిశీలించి సత్వర పరిష్కారము చేయాలియు, పాలనలో మానవత్వ అంశమునకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యాశాఖాధికారి కార్యాలయంలో పాలనా దక్షతను ప్రత్యేకంగా ప్రశంసించారు. గైడెడ్ ఇన్‌స్పెక్టర్ల కార్యాలయమును కూడ శ్రీ యం. వి. రాంగోపాల్ దర్శించి, ప్రత్యేక గ్రంథాలయము, పఠనాలయము పట్ల ప్రత్యేకాసక్తిని చూపి తమ అభినందనలు తెలిపారు.

ఖమ్మం జిల్లాలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ప్రతినిధులు విద్యాశాఖ డైరెక్టరును కలిసి తమఇబ్బందులను వివరించగా సానుభూతితో పరిశీలిస్తామన్నారు.

జూన్ 16 న పాఠశాల అభివృద్ధి కార్యక్రమములకుసంబంధించిన ప్రత్యేక సమావేశం పరిషత్తు కార్యాలయంలో శ్రీ జె. కొండలరావు అధ్యక్షతనజరిగినది. విద్యాశాఖాధికారి కు మారి ఆల్లేన, గైడెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. రవీంద్రబాబు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తమసెలవుదినాలను దాకలాగా హాయిగా వెళ్ళబుచ్చుకొనే ఎర్పాట్లను కళాశాలలు సంఘం చేస్తుంది. ఈసంఘపు కలవు విడిది శీంప్రదాలలో దాదాపు 600 కళాశాలలు విశ్రాంతిగా గడిపారు. బల్గేరియాలో అనేక ప్రదర్శన భవనాలు ఈ బల్గేరియా కళాశాలల సంఘపు అధీనంలో వున్నాయి. వ్యక్తిగతంగా, హిమూహిరంగాను కళాశాలలు తమప్రదర్శనశాలలో తమప్రదర్శనలను దర్శనశాలలో పెట్టి అందరికీ ప్రత్యక్షం చేస్తూ వుంటారు.

వృద్ధాప్యంలో తమజీవితాన్ని సుఖముగా గడుపుకోడానికి విలువైన వారికి శిక్షణం మంజూరు చేయబడుతుంది. పురుష కళాకారుడు 60 సంవత్సరాల వయస్సునుండి స్త్రీ కళాకారులయిన 55 సంవత్సరాల వయస్సు నుండి 100 లీవా చొప్పున పెన్షను తెల్లించబడుతుంది. అయితే ఈ డబ్బును వీరు తయారు చేసిన చిత్రముల అమ్మకం ద్వారావచ్చినదానికి సోవలుయిన్నూ రెస్సులో జమచేసి అందుంది తీసివేయిస్తారు. అయితే అశక్తులుగా వున్న మరిముదుసలి కళాకారులకు కూడా యితే నిధినుండి పెన్షన్‌లు మంజూరు చేస్తారు.

గోధుమల ఉత్పత్తుపై కంట్రోలు తొలగింపు

హైదరాబాద్, జూన్ 20

ఆంధ్రప్రదేశ్‌లో గోధుమ ఉత్పత్తుపై కంట్రోలు పూర్తిగా తొలగించబడినది. దీని నిల్వలు అధికంగా పేరుకొని పోవడమే కంట్రోళ్ళు తొలగింపునకు కారణము. ఎవరైన ఎంతమొత్తములోనైనా గోధుమ ఉత్పత్తుల కొని నిలువ చేసుకొనవచ్చును. టోకువిక్రయ ధరల విషయములోగూడా నిర్బంధం లేదు.

బి-టెక్స్

జానుగ, దూదర, మసూరకు బి-టెక్స్

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతపూర్, హైదరాబాద్-18 (ఆం. ప్ర.)

దిగువ సదాచారించిన పదవులకు 15-7-66 వరకు ప్రిన్సిపాల్ కు అందునట్లుగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) సివిల్ ఇంజనీరింగ్ శాఖలో లెక్చరర్ (ఒక పదవి)

స్కేల్ 350-350-380-380-30-410-30-590 ఇ. బి. 30-770-40-850 మరియు అలవెన్సులు.

(2) సివిల్ ఇంజనీరింగ్ శాఖలో అసిస్టెంట్ లెక్చరర్ (ఒక పదవి)

స్కేలు: 260-10-300-15-400-25/2 500 మరియు అలవెన్సులు.

యోగ్యతలు:-

1 వ పదవికి - రెండు సంవత్సరముల వృత్తి అనుభవంతో సివిల్ ఇంజనీరింగ్‌లో రెండవ తరగతి డిగ్రీ.

2 వ పదవికి - సివిల్ ఇంజనీరింగ్‌లో రెండవ తరగతి డిగ్రీ.

ప్రిన్సిపాల్

విద్యాశాఖ

1966-68 శాలలలో (సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రయినింగ్) టీచర్ల ట్రయినింగుకు దరఖాస్తులు కోరుచు

ప్రకటన

తెలంగాణ ప్రాంతీయ నివాసము అభ్యర్థులు స్త్రీ, పురుషులు 1966-68 (రెండు సంవత్సరములకోర్సు) సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రయినింగ్‌లో ప్రవేశమునకు 25-6-66 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. వరంగల్ జిల్లా వారికి ప్రాధాన్యం. దిగువ సదాచారించిన ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలల్లో తెలుగు మీడియంలో శిక్షణ యివ్వబడును మరియు ప్రతిశిక్షణ పాఠశాలలో అభించే సీట్ల వివరాలుకూడా దిగువ యివ్వబడినది.

వరుస సంఖ్య	ట్రయినింగ్ స్కూల్ పేరు	పెన్షన్ల సంఖ్య	సీట్ల సంఖ్య	ట్రయినీలు
1.	గవర్నమెంటు బేసిక్ ట్రయినింగ్ స్కూల్ హన్మకొండ	8	150	150
2.	,, ,, మహబూబాబాద్	2	100	100
3.	,, ,, వర్సంపేట	2	100	100

2. విద్యాయోగ్యతలు - అభ్యర్థులు హెచ్ ఎస్ సి/ఎస్.ఎస్.ఎల్.సి/హెచ్. ఎస్. (ఎమ్ పి.) ఎస్. సి లేక సమానమైన పరీక్ష ఓరియంటల్ యోగ్యతలు గల అభ్యర్థులు ఎంపికకు అర్హులుకారు. ప్రతి సబ్జెక్టులో దిగువ శాతపు మార్కులు పొందుటనుబట్టి ఎంపికకు హెచ్. ఎస్. సి. కంపార్టుమెంటల్ అభ్యర్థులు కూడా అర్హులు.

1. లాంగ్వేజిలు — (40 శాతం)
2. సామాన్య గణితములు & లిఖిత ప్రజెక్టులు ..... (35శాతం)
3. మిగతా జనరల్ / డొమెస్టిక్ సైన్సు హిస్టరీ జాగ్రఫీ (30శాతం)

3. తెలియజేసిన ట్రయినింగ్, కోర్సుకు ప్రవేశముకొరకు 1-7-66 కు 15 సం॥ పూర్తిచేసి 25 సం॥ లోపు వయస్సుకలిగియున్నవారు అర్హులు

4. శరీరదార్ఢ్యము లేనట్టి అంగవైకల్యపు అభ్యర్థులు యీ కోర్సులో ప్రవేశానికి అనర్హులు.

జిల్లా విద్యాశాఖాధికారి
వరంగల్.

24-6-66 (శుక్రవారం) మా॥ 12-30 కు గొప్ప విడుదల

సుమాత్తర సన్నివేశాలు, కావ్యమైన సంగీతంతో గల ప్రణయరసగాథ

• మనోజ్ కుమార్ •

నిర్మాత దర్శకత్వం: రాజ్ ఖోస్లా — సంగీతం: రవి — గీతరచన: రాజ్ కౌశల్, రవి, శకీల్

జె. బి. ప్రొడక్షన్స్:

* దో బదన్ *

(ఈస్టుమన్ కలర్)

తారాగణం: అపారేశ్, మనోజ్‌కుమార్, నిమ్మి, ప్రాణ్, జాస్తి, మనీ మోహన్, కృష్ణ, ధుమల్ మోహన్ ఖోటి

దర్శకత్వం: రాజ్ ఖోస్లా — సంగీతం: రవి — పాటలు: శకీల్

లిబర్టీ హైదరాబాద్ * ప్రకాష్ హైదరాబాద్ * ప్యారడైజ్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: మా॥ 12-30, 3-30, 6-30, 9-30

ఆటల సమయములలో హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

సికింద్రాబాద్ రోటరీక్లబ్ సేవా కార్యక్రమాల సహాయార్థం

దో బదన్ (ఈస్టుమన్ కలర్)

తొలిప్రదర్శనం 1966 జూన్ 23 గురువారం రాత్రి 9-30 లకు

లిబర్టీ - హైదరాబాద్‌లో

రేట్లు: రు. 10/- 5/- 3/- 2/-

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

Editedprinted and published by N. Narothama Reddy M. A. for the Golkonda publications, Ltd at Golkonda printing press Hyderabad (A.P.)